ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 12 | సంచిక: 156 | మంగళవారం 09-12-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-






## లక్ష్యం కష్టమైనా..
# అసాధ్యం కాదు

### చైనాలోని గ్వాంగ్‌డాంగ్ నమూనానే ఆదర్శం



ఈ ప్రయాణంలో భాగస్వాములు కండి

- తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ
- అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం
- సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధే లక్ష్యం : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- దూరదృష్టితోనే అభివృద్ధి సాధ్యం : గవర్నర్

హైదరాబాద్

'రాష్ట్ర ప్రభుత్వం సాధించాలనుకుంటున్న విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కష్టమే కావచ్చు కానీ అసాధ్యమేం కాదు' అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేండ్లు పూర్తవుతుందనీ, ఆ క్రమంలో తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అందుకోసం తమ ప్రయాణంలో భాగస్వాములు కావాలని జాతీయ,

-మిగతా 2 లో



## మార్పునకు తెలంగాణ
# నాయకత్వం

- మహిళా ఆధారిత అభివృద్ధికి గ్లోబల్, రోల్ మోడల్‌గా తెలంగాణ
- స్టార్టప్‌ల నుంచి సౌరశక్తి దాకా దూసుకెళ్తున్న మహిళా సంఘాలు
- 2047 నాటికి మహిళా శ్రామిక భాగస్వామ్యం 90 శాతమే లక్ష్యం : మంత్రి సీతక్క

హైదరాబాద్

మహిళలు స్వయం సమృద్ధితో ఎదిగితేనే ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతుందనీ, ఆ మార్పునకు తెలంగాణ నాయకత్వం వహిస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) నొక్కి చెప్పారు. మహిళా ఆధారిత అభివృద్ధికి గ్లోబల్, రోల్ మోడల్‌గా తెలంగాణ నిలుస్తోందన్నారు. సోమవారం ఫ్యూచర్‌సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025లో మంత్రి సీతక్క ప్రసంగించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏర్పాటైన మహిళా శక్తి క్యాంటీన్లు స్థిర ఆదాయ వనరులుగా మారాయన్నారు. స్కూల్ యూనిఫాం తయారీ, పాఠశాలల అభివృద్ధి పనులు, అద్దె బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకుల ఏర్పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళలకు ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నాయని వివరించారు. 32 జిల్లాల్లో మహిళల చేత ఏర్పాటు కాబోతున్న 64 మెగావాట్ల సౌర విద్యుత్

-మిగతా 2 లో

## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు
# మూలస్తంభం

### ఐటీ, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల

-మిగతా 2 లో

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?



- ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే
- అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా
- నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతికి ప్రగతి సాగింది
- లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం

న్యూఢిల్లీ,

దేశానికి స్వాతంత్ర్యరం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి

-మిగతా 2 లో

## ఐదేళ్ల జగన్ పాలనలో
# సర్వనాశనం



- వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన
- కొన్ని కంపెనీలు రాష్ట్రానీ వీడాయి
- ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది
- ఒక్కో రంగాన్ని గాడిన పెడుతు వస్తున్నాం
- ఆర్థిక నివేదికను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి

వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు..

- కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం
- ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం
- థాయ్ సైనికుడు మృతి

న్యూఢిల్లీ

థాయ్‌లాండ్-కంబోడియ సరిహద్దులో మరోసారి ఘర్షణలు భగ్గుమన్నాయి. ఉబోన్ రాట్చథాని ప్రావిన్స్‌లో థాయ్ దళాలపై కంబోడియా దళాలు కాల్పులు జరిపారు. దీంతో థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడు మృతి చెందినట్లు థాయ్ సైన్యం వెల్లడించింది. ఈ ఘర్షణలకు సంబంధించి ఇరుపక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. కంబోడియా సైన్యం తొలుత దాడులను మొదలు పెట్టినట్లు థాయ్ అధికారులు చెబుతుండగా.. ఈ వాదనను కంబోడియా ఖండించింది. థాయ్ దళాలే తొలుత కాల్పులు జరిపినట్లు కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది.కాగా, ఈ ఏడాది జులైలో థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సరిహద్దుల పొడవున అనేక ప్రాంతాల్లో ఇరుదేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలలో సైనికులతోపాటూ పౌరులు కూడా మరణించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో ట్రంప్ రంగంలోకి దిగారు. కౌలాలంపూర్‌లో ఇరు దేశాల మధ్య సంధి కుదిర్చారు. ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్-కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీంతో సరిహద్దుల్లో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. అయితే, ఐదు నెలల్లోనే మళ్లీ అక్కడ ఘర్షణలు చెలరేగడం ఆందోళన కలిగిస్తోంది.




## 2026 సంవత్సర సెలవులు జాబితా విడుదల

- వచ్చే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 27 సాధారణ సెలవులు
- 26 ఐచ్ఛిక సెలవులను ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశాల మేరకు నోటిఫికేషన్‌ను విడుదల

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబంధించిన సెలవుల వివరాలు విడుదల చేసింది. వచ్చే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 27 సాధారణ సెలవులు , 26 ఐచ్ఛిక సెలవులను ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశాల




-మిగతా 2 లో

# లక్ష్యం కష్టమైనా.. అసాధ్యం కాదు

మొదటి తరువాయి

అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దానికోసం చైనాలోని అన్ని ప్రావిన్స్‌లలో అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షించి, వృద్ధిరేటును సాధించిన గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ నమూనాను అనుసరిస్తామని స్పష్టం చేశారు. కేవలం 20 ఏండ్లలోనే గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ ప్రపంచం లోనే అత్యధిక పెట్టుబడులు, వృద్ధి రేటును సాధించిందని గుర్తుచేశారు. ఆర్థికాభివృద్ధిలో చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందామని తెలిపారు. ఇప్పుడు ఆ దేశాలతోనే తాము పోటీపడబోతున్నామని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025ను సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.రామకృష్ణారావు స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ల నుంచి తాము స్ఫూర్తి పొందామన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఆనాటి నాయకులు భారత రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్‌మ్యాప్ వేశారని తెలిపారు. రాజ్యాంగంలో సార్వభౌమత్వం, సెక్యులరిజం పదాలు చేర్చి, భారత్‌ను రిపబ్లిక్ దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించారని వివరించారు. తాము కూడా అదేబాటలో రోడ్‌మ్యాప్ రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలపాటు ఉద్యమం సాగిందనీ, సోనియాగాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు. పదేండ్ల తర్వాత తాము తెలంగాణను దేశంలోనే ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. 2047 నాటికి ఏం సాధించాలనే దానికి తగిన సలహాలు ఇవ్వాలని ఆయన నిపుణులను కోరారు. ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చేసే ప్రయత్నంలో ”తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ –2047”కు బీజం పడిందని తెలిపారు. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నిటి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించడంలో సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాల ప్రతినిధులు రావడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మిట్‌లో అందరి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంచి సానుకూల వాతావరణం ఉందని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలో తెలంగాణ జనాభా దాదాపు 2.9 శాతం ఉండగా, దేశ జీడీపీలో రాష్ట్రం నుంచి దాదాపు 5 శాతం వాటాను అందిస్తున్నామన్నారు. ఆ జీడీపీలో 2047 నాటికి 10 శాతం వాటాను సాధించే లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం కోసం మూడు భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) అనే మోడళ్లను నిర్దేశించుకున్నామన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. మునపటి కంటే ప్రస్తుతం తానెంతో విశ్వాసంతో ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. నిన్నటి కల, నేడు ప్రణాళికగా మారిందనీ, దానిలో అందరూ భాగస్వాములుగా చేరారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు.

### దూరదృష్టితోనే అభివృద్ధి సాధ్యం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో ముందుకెళ్తున్నదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. సోమవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మట్లాడారు. వికసిత్ భారత్ – 2047లో తెలంగాణ రైజింగ్ కూడా ఒక భాగమని తెలిపారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ అడుగులు వేస్తున్నదని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుందని చెప్పారు. మహిళల సాధికారత దిశగా బస్సుల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారని తెలిపారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం ఆవిష్కరణలతో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నదని తెలిపారు. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నదని కితాబిచ్చారు.. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత అభివృద్ధి దిశగా వెళుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు సోలార్ ప్రాజెక్టులను అప్పగించారని గుర్తుచేశారు. విద్యరంగాన్ని బలోపేతం చేసే క్రమంలో సమాజాన్ని భాగస్వాములను చేశారనీ, పారదర్శకత, జవాబుదారీతనం, వ్యూహాత్మక ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పర్యావరణాన్ని, చెరువులను కాపాడుతూ మహిళా సంఘాల జీవనోపాధికి ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నేడు మనం చేసే పనిపై ఆధారపడి ఉంటుందనీ, ఆ దిశగా మౌలిక సదుపాయాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిందని గవర్నర్ వివరించారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని తెచ్చిందని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, మానవ వనరుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రధాని వికసిత్ భారత్ –2047 కోసం గట్టి దార్శనికత, లక్ష్యాలను నిర్దేశించుకుని, స్పష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకెళ్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముందుకెళ్తోందని చెప్పారు. భవిష్యత్ నిర్మాణం కోసం, గతం నుంచి పాఠాలు నేర్చుకోవాలని గవర్నర్ సూచించారు.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

మొదటి తరువాయి



సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013–14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎలాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎలాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

## మార్పునకు తెలంగాణ నాయకత్వం

మొదటి తరువాయి

ప్లాంట్లు దేశంలోనే తొలి ఉదాహరణగా నిలిచాయని వెల్లడించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.7,600 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. మెప్మా, సెర్ప్‌లను ఏకీకృతం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జీడీపీలో మహిళల వాటా 40 శాతముంటే మన దేశంలో అది 20 శాతానికి కూడా చేరలేదని వాపోయారు. మహిళా శ్రామిక భాగస్వామ్యాన్ని 2047 నాటికి 90 శాతానికి పెంచడమే లక్ష్యంగా తమ ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతున్నదని చెప్పారు. పెట్టుబడిదారులు, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలు తెలంగాణలో అవకాశాలు అన్వేషించాలనీ, పెట్టుబడులు పెట్టాలని కోరారు.

## ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

మొదటి తరువాయి

టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు.ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014–19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019–24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు.

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

మొదటి తరువాయి

చర్చిస్తోందని ఆమె ఆరోపించారు. వాస్తవానికి వందేమాతరం ప్రస్తావన వచ్చినప్పుడు, మనకు చరిత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకప్పటి ప్రధానిగా కనిపించడం లేదు. ఆయన మంచి ప్రసంగాలు చేస్తారు, కానీ వాస్తవాలను అర్థం చేసుకోరు. మోడీ ప్రజలకు వాస్తవాలను అందించే విధానం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. కానీ నేను ప్రజా ప్రతినిధిని ? కళాకారుడిని కాదు‘ అని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం గురించి ప్రస్తావించినప్పుడు, మనకు మొత్తం చరిత్ర గుర్తుకు వస్తుందని, అది స్వాతంత్ర్య పోరాట చరిత్ర, స్వేచ్ఛ కోసం పోరాటం, నైతికత, బ్రిటిష్ సామ్రాజ్య పతనం గుర్తుకు వస్తుందన్నారు. వందేమాతరం భారతదేశ ప్రజలను రాజకీయ, నైతిక ఆకాంక్షతో అనుసంధా నించిందని అన్నారు. వందేమాతరం నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలిపిందని, దానిపై ఈ రోజు చర్చ వింతగా అనిపిస్తుందని చెప్పారు. ఇంతకీ ఈ రోజు ఈ చర్చ అవసరం ఏమిటి, దీని ఉద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం భవిష్యత్తు వైపు చూడాలని అనుకోకుండా, మనల్ని గతంలోకి లాగడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నిజం ఏమిటంటే నేడు ఉన్న ప్రధాన మంత్రి మోడీ ఒకప్పటి ప్రధానిగా లేరని, ప్రస్తుత ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని అన్నారు. నేడు దేశ ప్రజలు సంతోషంగా లేరని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, ప్రభుత్వం వాటికి పరిష్కారాలను కనుగొనడం లేదని అన్నారు. కొందరి కారణంగా దేశానికి హాని జరుగుతోందని అన్నారు. అందుకే ఈ రోజు వందేమాతరం గురించి చర్చిస్తున్నామని, వాస్తవానికి దేశంలోని ప్రతి అణువులో వందేమాతరం సజీవంగా ఉందని, దాని గురించి చర్చించకూడదని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై ఒత్తిడి తేకుండా దేశం దృష్టిని మళ్లించాలని ఈ ప్రభుత్వం వందేమాతరం పై చర్చ పెట్టి కోరుకుంటోందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం స్వభావాన్ని ప్రశ్నించడం దానికి సంబంధించి నిర్ణయాలు తీసుకున్న గొప్ప వ్యక్తులను అవమానించడమే ఈ చర్చ ఉద్దేశమని విమర్శించారు.

## 2026 సంవత్సర సెలవులు జాబితా విడుదల

మొదటి తరువాయి




మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2026 సంవత్సరంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు అధికారిక ఉత్తర్వులలో పేర్కొన్న మొత్తం 27 సాధారణ సెలవు దినాలలో మూసివేయబడతాయి. దీంతో పాటు ప్రతి నెలలోని ఆదివారాలు, రెండవ శనివారాలు యథావిధిగా సెలవు దినాలుగా కొనసాగుతాయి.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సాధారణ సెలవులు..

సంక్రాంతి (జనవరి 15), గణతంత్ర దినోత్సవం (జనవరి 26) ,హోలీ (మార్చి 3) ,ఉగాది (మార్చి 19) ఈదుల్ ఫితర్/రంజాన్ (మార్చి 21) ,శ్రీ రామ నవమి (మార్చి 27) డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) ,ఈదుల్ అజహా/బక్రీద్ (మే 27) ,బోనాలు (ఆగస్టు 10) ,స్వాతంత్య దినోత్సవం (ఆగస్టు 15) ,వినాయక చవితి (సెప్టెంబర్ 14) ,విజయ దశమి/దసరా (అక్టోబర్ 20) ,దీపావళి (నవంబర్ 8) ,క్రిస్మస్ (డిసెంబర్ 25).

# భారతీయ జనతా పార్టీలో అబ్బ గోని అశోక్ గౌడ్ చేరిక..

**ఆర్మూర్,డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ):** భారతీయ జనతా పార్టీలోకి దాదాపు 350 మంది మహిళలు,బీసీ నాయకులు, యువకులు,కార్యకర్తలతో బాల్కొండ మండల కేంద్రంలోని "వి" ఫంక్షన్ హాల్ లో మంగళవారం భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ కులాచారి, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బ గోని అశోక్ గౌడ్ భారతీయ జనతా పార్టీ లో చేరారు.జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ కులచారి,బాల్కొండ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అశోక్ గౌడ్ కు బిజెపి పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం

**అబ్బ గోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ..**

భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీత మూర్తి ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ




ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన విధానానికి కెసిఆర్ పరిపాలన విధానానికి ప్రభుత్వాలు మారిన పరిపాలన మాత్రం మారలేదని బీసీలకు న్యాయం జరగలేదని తెలియజేశారు. గత ప్రభుత్వానికి మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వంలో కూడా బీసీలకు న్యాయం జరగట్లేదని, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చకోబోయారని కేవలం 17 శాతానికి బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్లలో పరిమిత కావటం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ కేంద్రమంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ 2026 లోబీసీలకు కులగనన దేశవ్యాప్తంగా జరిపిస్తున్నట్లు తెలియజేశారని బీసీలకు భారతీయ జనతా పార్టీతోనే న్యాయం జరుగుతున్నదని బిజెపి పార్టీలో చేరుతున్నట్లు అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముసుగు భూమేశ్వర్,లింగా గౌడ్, ముస్కు రాజేశ్వర్,బీసీ నాయకులు సూరి నీడ దశరథ్,దండు జ్యోతి,గట్ల సురేష్,గంగామణి,బండి నారాయణ, నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి గ్రామాల నుండి యువకులు,బిసి నాయకులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు ఏట మధుకర్, ఆత్మహత్యకు కారకులైన హంతకులను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదు.

**-అంతకులను కాపాడుతున్న ఎమ్మెల్యే.**
**-నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం.**
**-జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్.**

**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి(సామాజిక తెలంగాణ) డిసెంబర్ 8:** వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు హైకోర్టు బెయిలు నిరాకరించినా బయట తిరుగుతున్న నిందితులను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదో తెలపాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి టేకులబస్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వ్యక్తుల పేర్లను సూసైడ్ నోటు రాసి చనిపోయిన స్థానిక పోలీసులు అరెస్టు చేయడం లేదని హైకోర్టు వారి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన బాహాటంగా బయట తిరుగుతున్న



ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. వారిని ఎమ్మెల్యే కాపాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే గతంలో చెన్నూరు ఎమ్మెల్యే గా ఉండగా దుర్గం శివ రామ్ ను, హత్య చేయించారని, అదే నిందితులు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకునేందుకు ఇబ్బందులకు గురి చేశారని ఇప్పటికైనా పోలీసులు వారిని అరెస్టు చేయకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ద్వారా కళ్యాణి, నియోజకవర్గ కార్యదర్శి రాచర్ల సంతోష్, లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, కాసిపేట, భీమినీ, నేన్నెల మండలాల బీజేపీ పార్టీ అధ్యక్షులు, సూరం కుమార్, కొంక సత్యనారాయణ, అంగడి శేఖర్, మహిళా మోర్చా నాయకురాలు గోమాస కమల, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నుంచి ఎమ్మెల్యే సొంత మండలానికి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ**

**సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి** పెద్దమందడి మండల చిన్న మందడి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో భాగంగా బిజెపి అభ్యర్థి బలపరిచిన కొమ్మ చంద్రకళగా ని గెలుపు కోసం వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ వనపర్తి నుంచి ఎమ్మెల్యే సొంత నియోజకవర్గమైన పెద్దమందడి మండల రోడ్లు గుంతలుగా అస్తవ్యస్తంగా ఉండడంవల్ల రాత్రివేళ సమయంలో ప్రతిరోజు ఏదో రకంగా ప్రమాదానికి గురి అవుతున్నారు,బస్సు సౌకర్యం కూడా కల్పించలేకపోయాడు అటువంటి వ్యక్తులను మనం ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రయోజనం లేదు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించి



రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కల్పిస్తానని కలంబోలు మాటలు చెప్పింది మహిళలకు స్కూటీ ఇస్తానని దగా చేసింది, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మభ్యపెట్టింది,జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వేస్తామని నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ నిరుద్యోగుల పట్ల మోసం చేసింది, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సర్కారు నిధులతో అభివృద్ధి గ్రామ స్వరాజ్యంగా మార్చేందుకు కృషి చేస్తుంది,బిజెపి పార్టీ కావున,ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థాగతగా కార్యదర్శి కేతూరి బుడ్డన్న, జిల్లా నాయకులు రామ్మోహన్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువర్ మోర్చా నాయకులు రాజు, రవీందర్ రెడ్డి,బాలరాజు,కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖిల్లా ఘన్పూర్ మండలం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి** గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలది అభివృద్ధి చేసే బాధ్యత మీ బిడ్డ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ది గణపురం మండలం లో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను పెద్ద ఎత్తున గెలిపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు గణపురం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ర్యాలీగా తిరుగుకుంటూ సర్పంచ్లను వార్డ్ నెంబర్లను గెలిపించాలని ప్రచారం చేస్తున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి

గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు కరెంటు స్తంభాలు



వీధిలైట్లు అంగన్వాడి సెంటర్లు గ్రామాల్లో గుడి నిర్మాణాలు కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ పగడాల శ్రీనివాస్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిత్య గణపురం మండల ఇన్చార్జిలు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ టీపీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా ఆర్టిఏ నెంబర్ జాంగిర్ మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ ఎస్.కె షఫీ అస్లాం గణపురం మండల్ మాజీ ఎంపీపీ వెంకటయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటయ్య గణపురం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రాగన్ కరాటే ఛాంపియన్షిప్ కైవసం విద్యార్థులను అభినందనలు




**8డిసెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

జగిత్యాల జిల్లాలో పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగినటువంటి రెండవ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ లో మన గోదావరిఖని కి చెందిన డ్రాగన్ షాటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు..పసునూటి రియాన్ష్, ఆయన్ష్, టింగ్ జయసాయి చరణ్, సాయి వైష్ణవి, గదార్ల సహస్ర, స్పందన, తన్వి కృష్ణ., భవాని, నందిని రాజ్, రిషిక్, కుర్రే శైలందర్, స్మితేష్, నాశ్వంత్, భార్గవ రామ, సుహీరా అన్వాసన్వీత్, రిషి..స్పర్రింగ్, కటా విభాగల్లో బంగారు, వెండి, కంస్య, పతకాలు సాధించారు..రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నటువంటి ఈ కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ పసునూటి చందు గారిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిచారు...

# ట్రైడెంట్ చక్కెర కర్మాగారంను ప్రారంభించి చెరుకు రైతులను ఆదుకోవాలి....

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..**



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి డిసెంబర్ 8.** జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రధాన పంట చెరుకు రైతులు ప్రధానంగా చెరుకు పంటను పండిస్తారు.ఈ కర్మాగారం క్రింద 8 మండలాలు ఆధారపడి ఉంటాయి సుమారు 26,000 పై చిలుకు ఎకరాల్లో రైతులు చేరుకును పండిస్తారు ఈ కర్మాగారంపై సుమారు 10,000ల రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి ఈ సంవత్సరం అధిక వర్షాలు పడి చెరుకు దిగుబడి తగ్గి తాము పండించిన చేరుకును వారు ఎక్కడ వెయ్యాలో అర్థంకావడంలేదు సరైన మద్దతు ధర ప్రకటించిన దాఖలాలూ లేవు దళారుల బెడద కూడా ఎక్కువ అయింది గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి రాగానే కర్మాగారాన్ని తెరిపిస్తామని మాటిచ్చి ఓట్లు దండుకోని అధికారంలోకి వచ్చి ఈ రోజు ఏమీ పట్టనట్లు ఉండటం శోచనీయం.ఇది ప్రజలను మోసాగించడమే కర్మాగారం ప్రారంభించడానికి ప్రయివేటు యాజమాన్యాలు ముందుకు రాకపోతే ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతుల బాధలను దృష్టిలో పెట్టుకొని సరైన మద్దతు ధర ప్రకటించాలి,అదే విదంగా ప్రభుత్వమే ముందుకు వచ్చి కొత్తూర్ బి.చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు,శికారి గోపాల్,లు ఉన్నారు

# సర్పంచ్ అభ్యర్థి గా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతా సర్పంచ్ అభ్యర్థి కృషవేణి వెంకటేష్**







**భువనగిరి,డిసెంబర్5 సామాజిక తెలంగాణ** భువనగిరి మండలం,చందుపట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కృష్ణవేణి వెంకటేష్ కత్తెర గుర్తుకు ఓట్లు,వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో చందుపట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కృషవేణి ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కోరారు.అదే విధంగా ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామ సర్పంచ్ ఇంచార్జ్ గా ఎండీ,గ్రంధాలయం చైర్మన్,ఎన్నికల ప్రచారం లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చందుపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిని కృష్ణ వేణి గతం లో ఊరిని అభివృద్ధి చేసారని గుర్తు చేసారు.ఇందిరమ్మ ఇండ్లు సీసీ,రోడ్ల నిర్మాణం ఉచిత కరెంట్ రేషన్ కార్డులు ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు అందించారని అన్నారు.అదే విధంగా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో కృష్ణ వేణి ని గెలిపించాలని ఓటర్లను కోరారు.అలాగే సర్పంచ్ గా కృషవేణి ని గెలిపిస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఊరును ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతారని అన్నారు.ఎన్నికల ప్రచారం లో గ్రామ పెద్దలు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక

మంగళవారం 9-12-2025

## అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగింత..



**ఆర్మూర్,డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణంలోని పెర్కిట్ లో క్లాసిక్ ఫంక్షన్ హాల్ పక్కన ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని గ్రౌండ్ ఫ్లోర్ లో మూడు మడిగేలను నిర్మించారు. అంతేకాకుండా టీఎస్ బిపాస్ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని పరిశీలించిన మున్సిపల్ అధికారులు గత 15 రోజుల కిందట నోటీసులు జారీ చేశారు.అధికారులు జారీ చేసిన నోటీసులను ఇంటి యజమాని బేఖాతరు చేయడంతో చర్యల నిమిత్తం ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగించారు.ఎన్ ఫోర్స్ మెంట్ లోని ఐదు శాఖల అధికారులు కలిసి అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

# సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి**
**తాండ్ర సదానందం పిలుపు**




**8 డిసెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్ళండి.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుంది.రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండంలోని అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సోమవారం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో ఉన్న సమస్యలను తీసుకొని ఆయా డివిజన్లలోని ప్రజలను కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని తద్వారా రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల ఆదరణ లభిస్తుందని, ఆ దిశగా సిపిఐ ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని నుండి అధిక సంఖ్యలో క్యాడర్ తరలి రావాలని ఆయన కోరారు.ఖమ్మంలో జరిగే ఉత్సవాలకు దాదాపు 42 దేశాల కమ్యూనిస్టు యువకులు యువకులు యోధులు హాజరుకానున్నారని ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అవుతుందని భారత దేశంలో కూడా అన్ని కమ్యూనిస్టు పార్టీలో ఏకమై ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మావోయిస్ట్ పార్టీపై సాగిస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్, యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరేల్లి పోషం తదితరులు మాట్లాడారు. అనంతరం నూతనంగా 15 మంది నగర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కామ్రేడ్ మడికొండ ఓదెమ్మ,మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్,అసల రమ శనిగరపు చంద్రశేఖర్,మార్కాపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, సంకె అశోక్, సిరిసిల్ల మల్లేష్, గంగారాపు చంద్రయ్య,పడాల కనక రాజ్,దుబాసి రేణుక, అబ్దుల్ కరీం, ఎర్రల రాజయ్య, గోడిసెల నరేష్, ఏం ఏ గౌస్,ఉప్పులేటి తిరుపతి,జగన్, అసాల నవీన్, శివ,సుధీర్,భూమయ్య, సాగర్,నాని రెడపాక లక్ష్మణ్ , జెర్రిపోతుల దేవయ్య,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి గా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో**
**ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతా**
**సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ**





**భువనగిరి,డిసెంబర్ 8సామాజిక తెలంగాణ**
భువనగిరి మండలం,చందుపట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కృష్ణవేణి వెంకటేష్ కత్తెర గుర్తుకు ఓట్లు,వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో చందుపట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కృషవేణి ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కోరారు. అదే విధంగా ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామ సర్పంచ్ ఇంచార్జ్ గా ఎండీ, గ్రంధాలయం చైర్మన్ ఎన్నికల ప్రచారం లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చందుపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిని కృష్ణ వేణి గతం లో ఊరిని అభివృద్ధి చేసారని గుర్తు చేసారు.ఇందిరమ్మ ఇండ్లు,సీసీ,రోడ్ల నిర్మాణం ఉచిత,కరెంట్ ఇలా అనేక రకాల సంక్షేమ పధకాలను గ్రామ ప్రజలకు ఇప్పించారని అన్నారు.సర్పంచ్ కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.అదే విధంగా సర్పంచ్ గా కృషవేణి ని గెలిపిస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఊరును ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతారని అన్నారు.ఎన్నికల ప్రచారం లో గ్రామ పెద్దలు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతివాని పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అవకాశం ఇవ్వండి.

**గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం పడకేసింది.**
**చదువుకున్న యువతను ఆశీర్వదించండి.**
**నేతివానిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిరుపతమ్మ,తిమ్మప్ప.**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక )డిసెంబర్ 08** :మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం అభివృద్ధి గతంలో వెనుకబాటు తనానికి గురైందని ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ బలపరిచిన నిండు గర్భిణి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిరుపతమ్మ,తిమ్మప్ప కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అభివృద్ధి లక్ష్యంగా,గ్రామ అభివృద్ధి మార్పు కోసం, చదువుకున్న యువతగా మీ ముందుకు వస్తున్నామని,గ్రామ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఓటు హక్కు అతి విలువైనదని, డబ్బు, మద్యం,వంటి ప్రలోభాలకు ఆశపడకుండా నీతి, నిజాయితీతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై పోరాటం చేస్తున్న తమకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని తెలిపారు. ఎన్నికల్లో తమకు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు.

## రామ్ మనోహర్ లోహయ సమతాన్యాస్ స్కాలర్షిప్ లకు జాగృతి డిగ్రీ అండ్

**- పీజీ కళాశాల విద్యార్థుల ఎంపిక**



**భువనగిరి,డిసెంబర్ 8సామాజిక తెలంగాణ**
స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల కు చెందిన పిజి, డిగ్రీ విద్యార్థులకు బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్ వారు మెరిట్ స్కాలర్షిప్లు ప్రకటించారు.స్కాలర్షిప్లు పొందిన వారిలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పీజీ విద్యార్థులైన ఎం అనూష మరియు సిహెచ్ తేజస్విని లకు 13,500 రూ లు మరియు డి.దివ్య భవాని ఏ.విజయ్ కుమార్ బి.మాధురి, ఆర్. వైష్ణవి ఎస్.భవిత లకు 10,000రూ.ల చొప్పున నగదు స్కాలర్షిప్ లను చెక్కు ల ద్వారా అందించడం జరిగింది. ప్రతి, సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు,ఈ ట్రస్ట్ నుండి మెరిట్ స్కాలర్షిప్లు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం,వైస్ ప్రిన్సిపల్ ఏ.మనీపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎల్మా రెడ్డి అధ్యాపకులు సుధాకర్ కిషోరి, సోనీ వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ విజేతలు పెబ్బేరు విద్యార్థులు



**పెబ్బేరు, డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ) :**
ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పెబ్బేరు కు చెందిన సుమన్ చోటో ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని కరాటె మాస్టర్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూల్లో జరిగిన ఈ పోటీలలో బాలికల స్పారింగ్ విభాగంలో మేఘన, జాహ్నవి, చందన ఉత్తమ ప్రతిభ కనబరచగా, బాలుర స్పారింగ్ విభాగంలో తశ్విన్, ధనుష్, జగదీష్, జటిన్, చరణ్ లు వెపన్స్ విభాగంలో జోషిక గెలుపొంది షీల్డ్ అందుకున్నట్లు మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

## దేవరకొండ ఎక్సైజ్ సీఐ గారిని వెంటనే సస్పెండ్ చేయాలి




**సామాజిక తెలంగాణ డిసెంబర్ 8 ఎస్ 10 న్యూస్ డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**
సిపిఎం డిమాండ్సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ....కాసులకు కక్కుర్తి పడి జననివాస ప్రాంతాల మధ్యలో వైన్ షాప్ లకు,పర్మిషన్ ఇచ్చిన ఎక్స్ఛేంజి దేవరకొండ సిఐ.ని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. జననివాసాలు. ఫంక్షన్,హాల్,హాస్టల్లు. దేవుని గుళ్ళు,ఓపెన్ జిమ్ము ఉన్న ప్రజల అభిప్రాయాల సేకరణ చేయకుండా హైకోర్టు నిబంధనలను ధిక్కరిస్తూకాసులకు కక్కుర్తి పడి అక్కడి ప్రజలు వైన్స్ షాప్ వద్దని గగ్గోలు పడిన ప్రజలపై దౌర్జన్యం చేస్తూ దేవరకొండ ఎక్స్ఛేంజ్ సిఐ వైన్ షాపుకు పర్మిషన్ ఇవ్వడం ఏంటని. వారు అన్నారు. కనుక వెంటనే పై అధికారులు స్పందించి ఇచ్చిన పర్మిషన్ను వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు

## మద్దెల బండ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

**విద్య,వైద్యం,చదువు నా ప్రధాన ఎజెండా - ప్రజల దగ్గరికి వచ్చి పాలన అందిస్తా**
**సర్పంచ్ అభ్యర్థి తిమ్మప్పమద్దెల బండ గ్రామం**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక )డిసెంబర్ 08** : మల్దకల్ మండలం మద్దెల బండ గ్రామం లో స్థానిక ఎన్నికలలో ఎస్సీ జనరల్ కావడంతో తిమ్మప్ప సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన గుర్తు కత్తెర గుర్తు.కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ ఎత్తున గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్రామ పెద్దల అందరి సహకారంతో గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ, గ్రామ ప్రజలకు అర్ధరాత్రి ఆపద వచ్చిన తన ఆపదగా భావిస్తూ, గ్రామాభివృద్ధికి పాటుపడతానని అన్నారు.నా ప్రధాన ఎజెండా విద్య,వైద్యం,చదువుపై ఎక్కువగా దృష్టి పెట్టి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలియజేశారు. కాబట్టి కత్తెర గుర్తుకు ఓటు వేసి,గెలిపించి,గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవాలని అన్నారు.

సామాజిక తెలంగాణ

మంగళవారం 9-12-2025

# ప్రజా సేవకై.. సర్పంచ్ బరిలో ఉన్నత విద్యావంతురాలు...

- బిజిలిపూర్ సర్పంచ్‌గా ఆశీర్వదించండి..
- మంత్రి దామోదర్ సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తా...
- ఉంగరం గుర్తును గుర్తించుకొని ఓటేయండి.
- సర్పంచ్ అభ్యర్థి అరగొండ మహానంద అరవింద్...

**సామాజిక తెలంగాణ ఆందోల్ ప్రతినిధి**

ఒకప్పుడు సర్పంచ్ఎన్నికలంటే ఊరి పేరు మోసిన పెద్ద మనుషుల వ్యవహారంగా సాగేది. కానీ కాలం మారింది. దశాబ్ద కాలంగా విద్యావంతులు, వివిధ ప్రొఫెషనల్స్ సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న ఊరికి సేవ చేయాలని పాలిటిక్స్ లో తొలి అడుగు వేయాలని ముందుకు వస్తున్న వారిలో అరగొండ మహానంద అరవింద్ ఒకరు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ హిందీ, ఎం.ఏ. బి.ఎడ్ చదివిన ఆమె, సమాజ అభివృద్ధినే పరమావధిగా, సమాజ సేవనే లక్ష్యంగా పెట్టుకుని ఓ ప్రైవేట్ కళాశాల లెక్చరర్ ఉద్యోగాన్ని వదిలి ఊరికి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్నారమే.వట్పల్లి మండలం లోని బిజిలిపూర్ సర్పంచ్ అభ్యర్థిగా ఉన్నత విద్యావంతురాలైన అరగొండ మహానంద ఇప్పుడు గ్రామ రాజకీయాల్లో నూతన శక్తిగా మారుతున్నాతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేయాలనే సంకల్పం తో వచ్చిన మహానంద ఈసారి సర్పంచ్ బరిలో తన నామినేషన్ దాఖలు చేసి గ్రామ ప్రజల ఆశలకూ ఆకాంక్షలకూ ప్రతినిధిగా నిలిచారు.ప్రచారంలో తరలివస్తున్న యువకులు, మహిళలు..మహానంద ఎన్నికల ప్రచార పర్వంలో గ్రామంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో యువకులు, మహిళలు, వృద్ధులు స్వయంగా హాజరై తమ మద్దతును తెలియజేస్తున్నారు. ప్రచారం ఊరంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. “మా గ్రామానికిదే కావాల్సిన నాయకత్వం” అని మహిళలు, యువత ఏకకంఠంతో ప్రకటిస్తున్నారు.నిస్వార్థమైన సేవలను అందిస్తా...ప్రజలను ఆప్యాయంగా పలురిస్తూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ మీ



సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని, కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వస్తానంటూ ఓటర్లను చెబుతున్నారు. మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాననీ, రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ప్రజలకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తునానరు. అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో నడిపిస్తా...ప్రజలు అవకాశం ఇస్తే బిజిలీపూర్ ను అభివృద్ధి పథంలో నడిపించడం నా ప్రధాన లక్ష్యం. పారదర్శకత, సేవాభావం, గ్రామ గ్రామాభివృద్ధి.. ఈ మూడు అంశాలకే నా రాజకీయాలు పరిమితం” అని మహానంద ప్రచారంలో ప్రజలకు స్పష్టంగా హామీ ఇస్తున్నారు. విద్య, ఆరోగ్యం, నీటి సదుపాయాలు, రోడ్లు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా మహానందఅరవింద్ రాజకీయ రంగప్రవేశం గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని, ప్రజల్లో కొత్త ఆశలను నింపుతోంది.సర్పంచ్ పోటీలో ఆమె ప్రవేశం బిజిలిపూర్ లో ప్రతి ఇంటా చర్చనీయాంశంగా



మారింది. ప్రజలు ఆశతో చూస్తున్న ఈ యువ నాయకురాలు గ్రామ భవిష్యత్తును ఎలా మలుస్తుందో అన్న ఆసక్తి రాజకీయ పరిణామాలను మరింత ఉత్కంఠగా మారుస్తోంది.మంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తా....అరగొండ మహానంద ప్రచారంలో భాగంగా తన మద్దతు దారులతో కలిసి ఇంటింట ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజల నుండి పలు సమస్యలను అగిడి తెలుసుకుంటూ ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు.రోడ్ల నిర్మాణం, యువత అభివృద్ధి, మహిళ సాధికారత, విద్యా, ఆరోగ్య రంగాల్లో నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని , ముఖ్యంగా మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా పయనించేలా పెద్ద ఎత్తున నిధులు కెటాయించేలా చూస్తానన్నారు. రింగు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అందరికీ అందుబాటులో ఉండి తనదైన శైలిలో అందరినీ కలుపుకొని పోయి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానంటూ భరోసా కల్పిస్తున్నారు.

# ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ అభ్యర్థి

**సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు డిసెంబర్ 8**

ఉరివేసుకుని సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాయికోడ్ మండలంలో చోటుచేసుకుంది,వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన చాల్కి రాజు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది,కాగా ఆయన అయ్యప్పస్వామి మాల ధరించి శంశోద్దీన్ పూర్ శివారులో సన్నిదానం ఏర్పాటు చేసుకుని నిత్యపూజలు నిర్వహించుకుంటూ తోటి స్వాములతో కలిసి ఉండేవాడు,రోజు మాదిరిగానే వేకువజామున లేచి కాలకృత్యాలకు వెళ్లి సన్నిదానం సమీపంలోని పొలం వద్ద చెట్టుకు మాల టవల్ తోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు,



చాలాసేపు అయిన రాకపోవడంతో తోటి స్వాములు చుట్టుపక్కల వెతికేసరికి చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని తోటి మాల ధరించిన స్వాములు తెలిపారు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు,ప్రతిరోజు ఎంతో ఉత్సహంతో పూజాకార్యక్రమాలలో పాల్గొనేవాడాని తోటి స్వాములు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ తమలో ఒకడిగా వుండే రాజు మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గ్రామస్తులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు కంట తడి పెట్టుకున్నారు,పిప్పడ్ పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించడమే మన లక్ష్యం





**-మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**(తిమ్మాపూర్ మండలం సామజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి (ప్రవీణ్ రెడ్డి) డిసెంబర్-8**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్,నుస్తులాపూర్ పలు గ్రామాలలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. రామకృష్ణ కాలనీ గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.రైతుల కోసం రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త కార్డుల జారీ,ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు.నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాలు,గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు,మన గ్రామాల సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రామ అభివృద్ధి మన లక్ష్యమని,గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దావు సుజాత సంపత్ రెడ్డి లేడి పర్సు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని వార్డు అభ్యర్థిగా మాచర్ల అంజయ్య గౌడ్ స్టూల్ గుర్తుపై ఓటు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించగలరని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ నేతలు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంత మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**డిసెంబర్ 8. (సామాజిక తెలంగాణ)**

నిజామాబాద్ జిల్లా. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామ సంతమల్లన్న జాతర సందర్భంగా ఆ మల్లన్న స్వామిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ మల్లన్న స్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండము ఏరియా-1 జి డి కే. ఓ సి పి -5 లో జరిగిన 56వ వార్షిక రక్షణ పక్షోత్సవలు-2025 ప్రారంభ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరు అయిన

**- జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ... అనంతరం మాట్లాడుతు**




**8 డిసెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని**

ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణ నా బాధ్యతగా భావించాలి SMP, SOP లను మీరు చేసే పనిలో అమలు పరుస్తూ రక్షణ తో పనిచేయాలి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, ఫిట్ సేఫ్టీ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తు రక్షణ పెంపొదించండానికి కృషిచేయాలి రక్తం తో కూడిన బొగ్గు మనకు వద్దు రక్షణ తో కూడిన బొగ్గు మనకు ముఖ్యము దురదృష్టవశత్తు 3 ముగ్గురు కార్మికుల ప్రాణలను కోల్పోయినము అది మన సింగరేణి కంపెనీకి వారి కుటుంబలకు తీరని లోటు అని అన్నారు ప్రతి ఒక్క ఉద్యోగి జీరో ఆక్సిడెంట్ కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమం లో రక్షణ పక్షోత్సవల తనిఖీ కన్వీనర్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ ,రిజియన్ సేఫ్టీ Gm మధుసూదన్ , CMOAI జనరల్ సెక్రటరీ పానుగోటి శ్రీనివాస్ రావు ,AITUC బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోషం ,ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ , మేనేజర్ అనిల్ గబలే ,OCP-5 ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ గారు, ఇతర యూనియన్ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కాలనీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

**కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ నూతన కార్యవర్గానికి గాదె శివ అభినందనలు**

**బండి రమేష్ సారథ్యంలో అభివృద్ధికి హామీ**

**త్వరలో ఇన్‌చార్జిని కలవనున్న కమిటీ సభ్యులు**





కూకట్‌పల్లి: కాలనీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ అన్నారు. కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మినేని వికాస్, జనరల్ సెక్రటరీ డి.వి.ఎస్ రాజు, అసోసియేషన్ సలహాదారు వి.వి రావులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ సూచనలతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిపై స్పందించిన అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బండి రమేష్ సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే అసోసియేషన్ కమిటీ సభ్యులంతా బండి రమేష్‌ను కలవనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## సందీప్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసిన యాదవ జేఏసీ నాయకులు..




**బషీర్ బాగ్, డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ) :** నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామిడి నాగలక్ష్మి భర్త యాదగిరి యాదవ్ ను కిడ్నాప్ చేసి విచక్షణ రహితంగా కొట్టి మూత్రం తాగించి భయంబాంత్రలకు గురిచేసిన సందీప్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేసినట్లు యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం హైదారాబాద్ లోని మానవ హక్కుల సంఘం కార్యాలయంలో యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధి రమేష్ లు సందీప్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మామిడి యాదగిరి యాదవ్ పై దాడి చేసిన సందీప్ రెడ్డి అతని అనుచరుల పైన ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పాత్రాదారులను, సూత్రదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసే స్వతంత్రం లేకుండా పోయిందన్నారు.జనరల్ స్థానాలలో పోటీ చేసే స్వేచ్ఛను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ లీగల్ సెల్ అధ్యక్షుడు అడ్వకేట్ పొన్నం రవీందర్ యాదవ్,ఏలే నరసింహ, బీసీ అడ్వకేట్ నాయకులు కొంగల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పాలన అంటే ఏంటో చూపిస్తా - బాల్ గుర్తుకు ఓటెయ్యండి,ఆశీర్వదించి గెలిపించండి

**బలిగేర గ్రామ ప్రజల అభివృద్ధి - నా ముందున్న లక్ష్యం**

**సర్పంచ్ అభ్యర్థి ఎం.ఏసుబలిగేర గ్రామంగట్టు మండలం**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) డిసెంబర్ 08 :** గట్టు మండలం బలిగేర గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా ఎం.ఏసు తనకు కేటాయించిన బాల్ గుర్తుతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెనుకబడ్డ గట్టు మండలంలోని బలిగేర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు నా వంతుగా పూర్తిస్థాయిలో సహకరిస్తానని అన్నారు.ముఖ్యంగా విద్య,వైద్యం చదువును ప్రోత్సహిస్తూ గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పరుస్తానని తెలియజేశారు. అనునిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఎప్పటికీ ఎప్పుడు గ్రామ ప్రజల ముంగిట చేరి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికై మీ ఇంటి వాడిగా కృషి చేస్తానని అన్నారు.బ్యాలెట్ పేపర్ లో పొందుపరచిన క్రమ సంఖ్య నాలుగులో బాల్ గుర్తును గుర్తించి, బాల్ గుర్తుకు ఓటువేసి భారీ ఎత్తున గెలిపించేందుకు ఆశీర్వదించాలని కోరారు.

## తిమ్మాపూర్ తండాలో కృష్ణారావు ఎన్నికల ప్రచార సందడి



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిది**
ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాలో సర్పంచ్ ఎన్నికల వేడి రాజకీయం పరుగులు పెడుతోంది. ఈ ప్రచార జోష్‌లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు గ్రామాన్ని సందర్శించి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కృష్ణారావు, తిమ్మాపూర్ తండాకు అభివృద్ధి తీసుకురాగల నాయకత్వం అవసరమని, అందుకోసం సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి గుగ్లవత్ నవ్య మహిపాల్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తండా సమస్యలు పరిష్కరించడంలో బలమైన స్థానిక నాయకత్వం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, యామపూర్ సర్పంచ్ కనుక నగేష్, మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ తండాలో ప్రచార వేడి మరింత చురుగ్గా కొనసాగుతోంది.

# విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా..

**ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న ఇసుక దోపిడీ మాఫియా.**

**మామూళ్ల మత్తులో మైనింగ్ రెవెన్యూ అధికారులు**

**అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**



**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 8 (సామాజిక తెలంగాణ):** నిర్మల్ జిల్లాకౌట్ల(కె) నుండి వెళ్లే మార్గమధ్యలో ఉన్నశివారులోని స్వర్ణ వాగులో నుండి ఇసుక కు మండల రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటిఅనుమతులు లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక నిర్మల్ కు రవాణాచేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులుగా నిలువ చేసి ప్రజల ధనాన్ని దోపిడీ చేస్తూ ప్రభుత్వఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఈ సందర్భంలో శ్రద్ధ చూపక పోవడం వలన జనాలు అదికారులపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు అక్రమ ఇసుక పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమఇసుక అరికట్టేం దుకు మండల రెవెన్యూ అధికారులకు నియమనిబంధనాలతో కూడిన పక్కాడ్బందీ ఆదేశాలు అందించిన అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై ఇలాంటి కేసులు చేయకుండా మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీసంబంధిత మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంవలన ఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న సందర్భంలో సంబంధితవిచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా..ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న ఇసుక దోపిడీ మాఫియా.

**మామూళ్ల మత్తులో మైనింగ్ రెవెన్యూ అధికారులు అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

**నిర్మల్ ప్రతినిధి (సామాజిక తెలంగాణ):** జాఫర్పూర్ వెళ్లే మార్గమధ్యలో ఉన్నశివారులోని స్వర్ణ వాగులో నుండి ఇసుక కు మండల రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటిఅనుమతులు లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమఇసుక నిర్మల్ కు రవాణాచేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులుగా నిలువ చేసి ప్రజల ధనాన్ని దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఈ సందర్భంలో శ్రద్ధ చూపక పోవడం వలన జనాలు అదికారులపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు అక్రమ ఇసుక పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక అరికట్టేం దుకు మండల రెవెన్యూ అధికారులకు నియమనిబంధనాలతో కూడిన పక్కాడ్బందీ ఆదేశాలు అందించిన అక్రమంగాఇసుక రవాణా చేసే వారిపై ఇలాంటి కేసులు చేయకుండా మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంవలనఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న సందర్భంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు.

# చాకల్ పల్లి గ్రామ అభివృద్దే తమ ఏకైక లక్ష్యం

**కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**

**గ్రామ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవుదాం**

**ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి రాకాసి అరవింద్ రెడ్డి**

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ డిసెంబర్ (8):** చాకల్ పల్లి గ్రామ అభివృద్దే తమ ఏకైక లక్ష్యం అని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రజలందరం భాగస్వాములు అవుదామని బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాకాసి అరవింద్ రెడ్డి గ్రామస్తుల కు పిలుపునిచ్చారు. గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని కోరారు. గతంలో సర్పంచుల గా పని చేసిన వ్యక్తులు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని దీంతో గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచినీరు, తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ప్రజల కు వివరించారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నానని, ప్రజలందరూ తనను ఆదరించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం ప్రజల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రాజకీయాలు చేయడం కాదని అభివృద్ధి చేసి చూపించాలని అప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. గ్రామంలో చేసే అభివృద్ధిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని గెలిచిన వెంటనే ఒక్కొక్కటిగా పనులు పూర్తి చేసి ప్రజల ఆధారాభిమానాలు చూరగోంటానని చెప్పారు. ప్రజలు అందరూ తనను ఆదరించి ఓటు వేయాలని కోరారు. గ్రామంలోని ఏ వార్డుకి వెళ్లిన ప్రజలు తనను ఆదరిస్తున్నా రని వారి ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టు కృష్ణ ఇంటి చోరీ మిస్టరీ వీడింది

**రూ.8.62 లక్షల విలువైన నగలు-నగదు స్వాధీనం**

**ఇద్దరు నిందితులు అరెస్టు రిమాండ్‌కు తరలింపు**

**పాత నేరస్తుడిపై పలు కేసులు ఏసీపీ లక్ష్మీనారాయణ**








**షాద్ నగర్. డిశంబర్ 8(సామాజిక తెలంగాణ)** షాద్‌నగర్‌లో నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. విలువ రూ. 8 లక్షల 62 వేల నగలు, నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి ఒక బైక్, పలు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసినట్టు పోలీసులు వెల్లడించారు.సోమవారం షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐ విజయ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.డిసెంబర్ 3న మధ్యాహ్నం 2 గంటల సమయంలో తాళం వేసి కృష్ణ, ఆయన భార్య భాగ్యలక్ష్మి చిన్నరేవల్లి గ్రామానికి వెళ్లగా, అప్పుడే గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లినట్టు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీపీ వివరించారు.వికారాబాద్ జిల్లా రామయ్యగూడకు చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగె శ్రీధర్ అలియాస్ ఎల్లయ్య, తాండూరు మండలం నారాయణపూర్‌కు చెందిన కర్నే నర్సింహులు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన పోలీసులు, ఈ కేసులో కూడా వీరే నిందితులని తెలిపారు.మొత్తం రూ.62,000 నగదు, 3.2 తులాల బంగారు ఆభరణాలు, ఒక నల్లపూసల దండ చోరీ చేసినట్టు వెల్లడించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటుచేయగా, సీఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డీఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ బృందంలోని మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ చాకచక్యంగా పనిచేసి కేసు ఛేదించినట్టు తెలిపారు.అత్యుత్తమంగా పని చేసిన ఈ బృందానికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని ఏసీపీ వెల్లడించారు.కరుడుగట్టిన నేరస్తుడే ప్రధాన నిందితుడు కావలి సురేందర్‌పై ఎల్‌బీ నగర్, మేడిపల్లి, సరూర్‌నగర్, చైతన్యపురి, భువనగిరి, బాలానగర్, చంద్రయన్‌గుట్ట, గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్‌కేసర్, సంగారెడ్డి, తిరుపతి, సైదాబాద్ తదితర పోలీస్‌స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లి వచ్చిన రికార్డు ఉన్న సురేందర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారుఎన్నికల వేళ శాంతి భద్రతల నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ, పోలీసులు వేగంగా కేసు ఛేదించడం ప్రశంసనీయం అని ఏసీపీ పేర్కొన్నారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
మంగళవారం 9-12-2025

# నిర్ధవెల్లిలో కాంగ్రెస్‌కు భారీ మద్దతు.. రేసులో ముందుంజలో దూసుకెళ్తోంది

**- ఉంగరం చిహ్నంపై ఓటు వేసి భాస్కర్ గౌడ్‌ను విజయవంతం చేయండి.. ప్రతాప్ రెడ్డి పిలుపు**



**షాద్ నగర్, డిశెంబర్ 8 (సామాజిక తెలంగాణ):**
కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం గ్రామవ్యాప్తంగా ఉత్సాహంగా జరిగింది. పార్టీ మద్దతుదారుడు భాస్కర్ గౌడ్‌కు ఉంగరం చిహ్నంపై ఘనమైన మెజారిటీతో విజయం సాధించాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువత, కార్యకర్తలు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో గ్రామం మొత్తం ఉత్సవ మహోత్సవంలా మారింది. ప్రాంతీయంగా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఈ జనసమర్ధన ఎన్నికల రేసులో పార్టీని మరింత బలోపేతం చేస్తోందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాటల్లో.. "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మాత్రమే కాదు, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే పల్లెసీమల్లో అసాధారణ పురోగతి సాధించాం. ఎన్నడూ లేని విధంగా మా ప్రభుత్వం సమగ్ర కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు మార్పు తీసుకువస్తోంది. ఇలాంటి అభివృద్ధి గ్రామానికి మరింత వేగంగా చేరాలంటే భాస్కర్ గౌడ్‌ను గెలిపించి కాంగ్రెస్‌ను ఎన్నికల రేసులో ముందుండేలా చేయాలి" అని ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ భారీ ఎత్తున పాల్గొని, పార్టీకి మద్దతుగా మంచి వాతావరణాన్ని సృష్టించారు. ఈ జనసందడి కాంగ్రెస్‌కు ఇక్కడి ఎన్నికల్లో బలమైన మైలురాయిగా మారనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# బుద్ధవనం సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు

**బుద్ధవనం తమనెంతో ఆకట్టుకుంది ఆసియా దేశాల అంబాసిడర్లు**



**నాగార్జునసాగర్, డిసెంబర్8 సామాజిక తెలంగాణ**
తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాలరాయబారులు అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్ షాబిన్ ముస్తఫా, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్వెల్, థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్, ఆమె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం నాడు బుద్ధ వనాని సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ సాంప్రదాయ ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచ్చాలతో వారిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాయబార్ల బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్థూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో బుద్ధ వనములో నిర్మాణంలో ఉన్న బుద్దిస్ట్ డిజిటల్ ఎక్స్పీరియన్స్ మ్యూజియాన్ని, తెలంగాణలో బౌద్ధ వారసత్వం పై వీడియోలను వారు వీక్షించారు.బుద్ధవనం ప్రత్యేకతల గురించి ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు. మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార సంచాలకులు బుద్ధ పాల ప్రత్యేక బౌద్ధ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం సందర్శించిన రాయబారులను ఆశీర్వదించారు. బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మహాస్థూపాన్ని, దాని చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్థూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని, జాతక కథ శిల్పాలను ఒక్కచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు.1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకలకు మళ్లీ ప్రాణం పోశారని మహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమ ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ టూరిజం హెూటల్స్ జీఎం నాథన్, ఏ జి ఎం జంగయ్య రాయబార్ల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అటు తర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు, లాంచీ యూనిట్ మేనేజర్ హరి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,, పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వేణు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన కరాటే విద్యార్థులు



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
జగిత్యాల జిల్లా కేంద్రంలో పొన్నాల గార్డెన్ లో పవన్ కరాటే అకాడెమీ ఆర్గనైజర్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 53 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఇబ్రహీంపట్నంకు చెందిన 5గురు కరాటే విద్యార్థులు కటాస్ విభాగములో ఆర్. సాయి తేజ, ఓ రిశ్వంత్, ఎస్.నిహాల్ ప్రేమ్ లు బంగారు పథకం, కె .కృతిక వెండి పథకం, ఎమ్. వర్ధిని లు కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా ప్రవీణ్ కుమార్ మాస్టర్ కరాటే అసోసియేషన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు.అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రచ్చ శ్రీనివాస్ మాస్టర్,ఆర్గనైజర్ పవన్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ జిల్లాల నుండి 500 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎం.ఎల్.ఏ సంజయ్ కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్ పవన్, ప్రధాన జడ్జ్ రచ్చ శ్రీనివాస్, లింగయ్య, ఎమ్ . శ్రీనివాస్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, వంశీనాయుడు, విశ్వ తేజ కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ పేట సర్పంచ్ గా ఎల్లెపోగుల సువర్ణను గెలిపించండి

**- బీసీ పొలిటికల్ జెఎసి ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ డిసెంబర్( 8):**
గోపాల్ పేట సర్పంచిగా అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లెపోగుల సువర్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.సోమవారం గోపాల్ పేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి సువర్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు.గత ప్రభుత్వం గోపాల్ పేటను అభివృద్ధి చేయటంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.అభ్యర్థి సువర్ణ ఉన్నత విద్యావంతురాలని, ఆమె భర్త ఆంజనేయులు కూడా యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి, న్యాయవాద వృత్తిలో ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారన్నారు. ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి,వాటి పరిష్కారానికి కృషిచేసే సువర్ణ ఆంజనేయులు ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, వివి గౌడ్, అంజన్న యాదవ్,చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, టౌన్ అద్యక్షులు శివన్న, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలించిన కలెక్టర్

**పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది,**





**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు .టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు,సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాలింగాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న సాయికుమార్....



**(సామాజిక తెలంగాణ), శంకర్ పల్లిబీ డిసెంబర్ 08.**
రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలంలోని మహాలింగపురం గ్రామంలో సాయికుమార్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే దిశగా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని ప్రధాన రోడ్డు ను ముందుగా సీసీ రోడ్డుగా మార్చడానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. మీ చల్లని దీవెనతోపాటు మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

# ప్రైవేట్ హాస్టల్ల పై చర్యలు తీసుకోవాలి

**- కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నేత వినోద్ కుమార్ గౌడ్.**




**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**
కేపిహెచ్బి కాలనీలో విచ్చలవిడిగా వెలుస్తున్న హాస్టల్లపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, రెసిడెన్షియల్ ప్రాంతంలో ప్రైవేట్ హాస్టల్ల ఏర్పాటును అడ్డుకోవాలని కోరుతూ కాలనీవాసులతో కలిసి భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ 115వ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ కూకట్పల్లి జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రైవేటు హాస్టల్లు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని, ముఖ్యంగా అంబులెన్స్, క్యాబ్ మంచినీటి ట్యాంకర్ వంటి ఎమర్జెన్సీ సేవలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని.. ధనార్జనే ధ్యేయంగా ఇంటి యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా, సరైన పార్కింగ్ సౌకర్యం లేకుండా ఇష్టా రీతిన హాస్టల్లను ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ 115 డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, నాగలక్ష్మి, పద్మావతి, నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాణి, వరప్రసాద్, సాయిశివరావు, భాస్కర్, శంకర్ రావు, నాయక్, శ్రీకృష్ణ, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ విభాగంలోని క్షేత్రస్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి




**పెబ్బేరు, డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ) :** ఇరిగేషన్ విభాగంలోని క్షేత్రస్థాయి ఉద్యోగులైన వర్క్ ఇన్స్పెక్టర్, లస్కర్ ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం పెబ్బేరు లోని ఇరిగేషన్ డివిజన్ 6 కార్యాలయం ముందు తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మెయింటెనెన్స్ అండ్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చలో పెబ్బేరు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లు, లస్కర్ల ప్రధాన సమస్యలైన టీఏ, డీఏలు విడుదల చేయకపోవడం, అవుట్సోర్సింగ్ విధానంలో నియమింపబడ్డ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ లను ప్రధానంగా ప్రభుత్వం ముందు ఉంచినట్లు వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## లక్ష్మీదేవిగూడెం లో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి భరత్

**ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో భరత్**



**మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 8:( సామాజిక తెలంగాణ):-** మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఎలికేటి భరత్ ప్రచారాన్ని మరింత దూకుడుగా కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వాదంతో గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ముందుకు సాగుతున్న భరత్, ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. అనంతరం భరత్ గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, సేవ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు గ్రామ ప్రజల నుండి లభిస్తున్న మద్దతు ప్రచారానికి మరింత ఉత్సాహాన్నిస్తోందని భరత్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు 'ఉంగరం' గుర్తుపెట్టుకోవాలని ఆయన ఇంటింటా ప్రచారం ద్వారా కోరారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసిపోతూ, అభివృద్ధి పరమైన హామీలతో ముందుకు సాగుతున్న భరత్ ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో ఉన్నారనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

## సి సి కెమెరాలను చూసి భయపడుతున్నాం, కానీ మనం చేసే తప్పులు భగవంతుడు చూస్తున్నాడు అని బయపడ్తలేము



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, డిసెంబర్ 8** శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సోమవారం రోజున అన్న ప్రసాద వితరణ కామిశెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి దంపతుల కుమారుడు మణిచరణ్ మరియు చిన్న కుమారుడు రామ్ శంకర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా... కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేసినారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ...భగవంతుడు ప్రతి అణువు అణువులో ఉన్నాడు మనం దైవ మహిమ గ్రహించలేక పోతున్నాము.మానవులు కలియుగంలో సీసీ కెమెరాలను చూసి భయపడుతున్నారు. కానీ భగవంతుడు ఉన్నాడు. మనము చేసే తప్పులకు దేవుడు శిక్ష విధిస్తాడు అని గ్రహించలేకపోతున్నాము ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొప్పిళ్ల మురళి గురుస్వామి,ఉపాధ్యక్షులు ఊర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు,కంచరకుంట్ల వెంకట్ రెడ్డిఅంతటి రాములు గౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,బోరేం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేవ అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,గుండెబోయిన అయిలేయ్య,పెంబర్ల గణేష్,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలగోని లక్ష్మణ్ గౌడ్,జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,కేతారాజు మహేష్, ఎస్ ఆర్ సి తేజేశ్వర్,కక్లెం కృష్ణ,జోగేందర్,నారెందర్ నాయక్, చామకూరి వివేక్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పాటుపడుతా ఆశీర్వదించండి

**- దండు మల్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్**




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం న్యూస్, డిసెంబర్ 8** తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం దండు మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన మస్తాన్ బాబు యాదవ్, మాట్లాడుతూ.. గ్రామంలో దళిత, బిసి,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు.చాలా మందికి పక్కా గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ పోలింగులు ప్రశాంతంగా నిర్వహించాలి

**సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి** గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈరోజు పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించారు. పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి ఓటు ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమని కలెక్టర్ సూచించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ)



లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్లో నమోదు చేయాలని సూచించారు.అంతేకాక, పోలింగ్ సమయంలో ఎటువంటి లోపాలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన ఉద్యోగులను ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొని సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఘనపురం తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో విజయసింహారెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బీఆర్ఎస్ నేతను ఓడించిన వార్డుకు ఉపసర్పంచ్..!

**-కురవిలో బీఆర్ఎస్ కీలక నాయకునిపై కాంగ్రెస్ చాలెంజ్..!**

**-ఓటమి ఎరుగని నాయకునిపై కొత్త వ్యూహం.**

**-కీలక నాయకుని వార్డు పైనే ఫోకస్**




**మహబూబాబాద్/కురవి, డిసెంబర్ 8 సామాజిక తెలంగాణ) :** జిల్లా లోని కురవి మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు క్రమంగా రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య పంచాయతీ రాజకీయాలు పీక్ కి చేరాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ కీలక నాయకుడు ఏ వార్డు నుంచి బరిలోకి దిగుతున్నారన్న చర్చ గ్రామ రాజకీయాల్లో మంటలు రేపుతోంది. బీఆర్ఎస్ నేతపై గట్టి పోటీ ఇవ్వాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ శ్రేణులు కొత్త వ్యూహం రూపొందించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థిని ఎవరు ఓడిస్తే, ఆ వార్డుకు చెందిన అభ్యర్థిని ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తామని కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా హామీ ఇస్తుండడం చర్చనీయాంశమైంది. ఈ హామీ గ్రామ ప్రజల్లో పెద్ద ముచ్చటగా మారింది.

ప్రజల డబ్బు ప్రజలకే.., ప్రతి రూపాయి లెక్క ఇవ్వాలి..,

బీఆర్ఎస్ ముఖ్యనాయకుడు గెలిస్తే, ఆయన పంచాయతీ ఆదాయ, వ్యయాలకు సంబంధించిన ప్రతి పైసాపై ప్రశ్నలు లేవనెత్తి, పాలనలో పారదర్శకత కోసం ఒత్తిడి చేయడం ఖాయం. "ప్రజల డబ్బు ప్రజలకే.., ప్రతి రూపాయి లెక్క ఇవ్వాలి" అనేది ఆయన నేరుగా చెప్పే మాట కావడంతో, అధికారంలోకి రావాలనుకునే ఆశావహులకు ఇది ఇబ్బందిగా మారే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. గెలిస్తే తినడు ఇంకెవరినీ తిననివ్వడు..,"గెలిస్తే తినడు, ఇంకెవరినీ తిననివ్వడు" అన్న భావనతో కొందరు అభ్యర్థులు ఆయనకు గట్టి పోటీ ఇచ్చి గెలిపించకుండా చూడాలని కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం.బీఆర్ఎస్ నేతను ఓడించిన వార్డుకు ఉపసర్పంచ్...బీఆర్ఎస్ నేతను ఎలాగైనా ఓడించిన వార్డుకు ఉపసర్పంచ్ పదవిని కట్టబెడతామని కాంగ్రెస్ నాయకులు స్పష్టమైన హామీ ఇస్తుండటంతో ఆ నిర్దిష్ట వార్డు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదే కారణంగా స్థానిక నాయకులంతా బీఆర్ఎస్ నాయకుడు ఏ వార్డు నుండి పోటీ చేస్తున్నారనే అంశాన్ని జాగ్రత్తగా ఫోకస్ చేస్తున్నారని తెలుస్తోంది. ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, ఈ కొత్త రాజకీయ చాలెంజ్ కురవి పంచాయతీలో మరింత ఉత్కంఠను రేకెత్తిస్తుంది.

## దివిస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైద్య శిబిరం.

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, డిసెంబర్ 8.** చౌటుప్పల మండలంలోని ఆరెగూడెం, కాట్రేవ్ గ్రామాలలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య శిబిరము మరియు కంటి వైద్య శిబిర ను డాక్టర్ జయంతి కుమార్, డాక్టర్ శివ గార్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులను, కండ్ల జోడులను అందజేసినారు. ఈ కార్యక్రమమును ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, సిహెచ్. కవిత, లక్ష్మణ చారి మాట్లాడుతూ..



దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు శీతాకాలంలో విద్యార్థినీ విద్యార్థుల కు ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయము అని అన్నారు. డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ శివ గారు మాట్లాడుతూ... విద్యార్థులు శీతాకాలంలో సర్ది, జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి




వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల అధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది కమలాకర్, గంగాధర్, దివిస్ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ. జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యావంతునిగా సర్పంచ్ పాలన అంటే ఏంటో చేసి చూపిస్తా రిమోట్ గుర్తుకు ఓటెయ్యండి,ఆశీర్వదించి గెలిపించండి

**పూడూరు గ్రామ ప్రజల అభివృద్ధి - నా ముందున్న లక్ష్యం**
**రమేష్ సర్పంచ్ అభ్యర్థి పూడూరు గ్రామం గద్వాల మండలం**




**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) డిసెంబర్ 08 :** గద్వాల మండలం పూడూరు గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరిత తిరుపతయ్య బలపరచిన పూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రమేష్ పోటీచేస్తున్నారు.తనకు కేటాయించిన టివి రిమోట్ గుర్తుతో,ఆయన అనుచరులు, అభిమానులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఇంటింటా ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని నెరవేర్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని గ్రామ ప్రజల నుండి పెద్దఎత్తున ఆశీర్వాదం పొందుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రమేష్ మీడియా తో మాట్లాడుతూ....గద్వాల మండలం లోని నల్ల సోమనాద్రి నాటి పాలనలో ఉద్యమానికి ఇక్కడినుండే ఊపిరిపోసిన చరిత్ర గల పూడూరు గ్రామం కొందరి పాలనలో వెనుకబడ్డ పూడూరు గ్రామాన్ని చదువుకున్న విద్యావంతుడిగా అన్ని రంగాల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు నా వంతుగా పూర్తిస్థాయిలో సహకరిస్తానని అన్నారు.ముఖ్యంగా విద్య,వైద్యం చదువును ప్రోత్సహిస్తూ గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పరుస్తానని తెలియజేశారు.అదేవిధంగా పూడూరు గ్రామానికి గురుకుల పాఠశాల తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అనునిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఎప్పటికెప్పుడు గ్రామ ప్రజల ముంగిట చేరి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికై గ్రామ ప్రజల కుటుంబ సభ్యునిగా కృషి చేస్తానని అన్నారు.బ్యాలెట్ పేపర్ లో పొందుపరచిన టివి రిమోట్ ను గుర్తించి,రిమోట్ గుర్తుకు ఓటువేసి భారీ ఎత్తున గెలిపించేందుకు ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

# గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

**గడపగడప ప్రచారంలో పాల్గొన్న....**
**మిర్యాలగూడ ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి**





**మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 8:(సామాజిక తెలంగాణ):-** సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ దామరచర్ల మండల కేంద్రంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంటు రేణుక శ్రీ గెలుపు కొరకు గడపగడప ప్రచారం నిర్వహించారు. అనంతరం దామరచర్ల మండలం లోని పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొని ప్రతి సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థిల గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి వారి యొక్క గెలుపు కొరకు పని చేయాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చింది అని అన్నారు. కావున ప్రతిఒక్కరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా వికాస్ స్కాలర్షిప్స్ ల పంపిణీ.





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ డివిజన్ న్యూస్, డిసెంబర్ 8.**

భారత వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల ఆధ్వర్యంలో... భారత వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో విద్యా వికాస్ స్కాలర్ షిప్ లను సెంటు జావెరిస్ హై స్కూల్ గుడిమల్కాపూర్ పాఠశాలలోనీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థాన్ నారాయణపురం మండల విద్యాధికారి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై వారికి స్కాలర్షిప్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ... భారత వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు 8 మంది పేద విద్యార్థులకు 5000/ రూపాయల చొప్పున ఉపకార వేతనాలు అందించడం హర్షనీయమని అన్నారు. విద్యార్థులు సంస్కారం, సేవా భావము అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ట్రస్ట్ మెంబర్ పసుపులేటి నరేంద్ర కృష్ణ, శాఖ అధ్యక్షులు చీకూరి వెంకటేశం, మల్లేష్, ఆనంద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకు షాక్ ఇచ్చిన భద్రాచలం వాట్సాప్ అడ్మిన్స్.....

**సామాజిక తెలంగాణ డిసెంబర 8 భద్రాచలం**

భద్రాచలం వాట్సాప్ గ్రూప్ అడ్మిన్స్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు...

- ఓటర్లని ప్రలోభాలు పెట్టే సమాచారం షేర్ చేస్తున్న కొన్ని రాజకీయ పార్టీలు...& కొంతమంది వ్యక్తుల పోస్టు నిరోధించబడతాయి..
- ఎలక్షన్ అయ్యేంతవరకు అడ్మిన్స్ అప్రూవ్ చేసిన పోస్టులు మాత్రమే వాట్సాప్ లో షేర్ కానున్నాయ్...
- ఎన్నికల కమిషన్ గైడెన్స్ ని మరియు పోలీసు వారి ఆదేశాలను అనుసరించి, గ్రూపులో వున్న సభ్యులు సహకరించ గలరు.

పార్టీలకు సంబంధించినవి, ఇతర కార్యక్రమాలకు సంబంధించినవి ఏమైనా సమాచారం ఉంటే గ్రూప్ అడ్మిన్ కి పంపగలరు. వారు ఆమోదం పొందిన తర్వాత గ్రూపులోకి పంపించబడతాయి.దయచేసి గ్రూప్ సభ్యులు సహకరించగలరు

# సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసిన కేసులో జైలు శిక్ష

**సామాజిక తెలంగాణ డిసెంబర్ 8 ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు**

2016 వ సంవత్సరంలోA 1 సిలువేరు సదానందం మరియు A2సిలువేరు రమేష్ ఏ మచ్చ వెంకన్న అను ఇరువురు సింగరేణి కాలరీస్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నమ్మించి అమాయకుల అయిన గాజ మల్లయ్య ఇల్లందు వద్దనుండి 65000/-డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో అడిగిన వారిని చంపుతామని బెదిరించిన కేసులో వాదోపవాదములు విన్న ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇల్లందు అయినటువంటి శ్రీమతి డి. కీర్తి చంద్రిక రెడ్డి నేరం రుజువైనందున. A1 సిలువేరు సదానందం మూడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించినారు ఇట్టి కేసులో సీఐ అల్లం నరేందర్ 2016 లో కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేసినారు ప్రాసిక్యూషన్ తరపున నర్సింగ్ అనిల్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రజెంట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తాటిపాముల సురేష్ వాదించగా కోర్టు పీసీ పోశాలు , అనంతరాములు, అశోక్ హోంగార్డులు సహకరించారు.

# ఘనంగా సామాజిక తెలంగాణ జర్నలిస్ట్ ప్రతాప్ రాజ్ జన్మదిన వేడుకలు



**డిసెంబర్ 8 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**

సనత్ నగర్ నియోజకవర్గ సామాజిక తెలంగాణ జర్నలిస్ట్ ప్రతాప్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ముందుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జర్నలిస్ట్ ప్రతాప్ రాజ్ కి అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉండాలని ఆశీస్సులు అందించారు, నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుపుతూ వార్తలు అందించాలని సూచించారు, కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్ కార్యాలయంలో ప్రతాప్ రాజ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బల్కంపేట ఎల్లమ్మ ఆశీస్సులు తో మీ కుటుంబం చల్లగా ఉండాలని అంచలంచలుగా ఎదగాలని దీవించారు, ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్ స్వామి, అశోక్, సందీప్, తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ ను పరిశీలించిన ఆర్డీవో



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిది**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై , రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మోడల్ స్కూల్ ఇబ్రహీంపట్నం నందు ఏర్పాట్లను మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. తాహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్ లతో కలిసి పరిశీలించారు

# సర్పంచ్ గా గెలిపించండి తండాలు అభివృద్ధి చేసి చూపిస్తా

**గ్రామ సమస్యను పరిష్కరిస్తా...పాండు**
**ప్రచారం లో దూసుకెళ్తున్న పాండు.**



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ తండాలొ సర్పంచ్ అభ్యర్థి పాండు ప్రచారం లో దూసుకుపోతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తండాల ప్రజలందరూ తనను ఆశీర్వదించి గెలిపించాలని పంచాయతీ పరిధిలోని షాబాద్, గణ్య తండా, నల్లకుంట, కేవలా తండా, దేవులా తండా,మెట్టుగడ్డ, దండువాని కుంట, ముత్యాల బంధం తాండలను అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.సోమవారం తండాలలొ గడప గడపకు తిరుగుతూ తనకు కేటాయించిన గుర్తును చూపిస్తూ ప్రజల ఓటును అభ్యర్థించారు.అలాగే తండాలో డ్రైనేజీలు, వీధి లైట్లు, విద్య,వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు. అలాగే తాండలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటానని హామీఇచ్చారు.. ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సాయి గణేష్ రైస్ ట్రేడర్స్ షాప్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**డిసెంబర్ 8 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**

సనత్ నగర్ డివిజన్ బికిగూడలో సాయి గణేష్ రైస్ ట్రేడర్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వచ్చిన ముఖ్య అతిథులకు ఎమ్మెల్యే తలసానికి వాడకట్టు కుటుంబ సభ్యులు అన్నదమ్ములు వాడకట్టు బాలాజీ గుప్తా, రవి గుప్తా, శ్రీకాంత్ గుప్తా, శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్ప గుచాన్ని అందించారు, ప్రొప్రైటర్ కి ఎమ్మెల్యే తలసాని ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి, సనత్ నగర్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పుట్టల శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గుడిగ శ్రీనివాస్ యాదవ్, కూతురు నరసింహ, జితేందర్ శుక్ల, హరి సింగ్ జాదవ్, పీయూష్ గుప్తా, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్, పురుషోత్తం, సురేందర్ గౌడ్, కౌన్సిల్ అధ్యక్షులు భరత్ ప్రసాద్ దుబే, కృష్ణదేవ గౌడ్ ,మణిక్రవ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# కలివేముల గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారం.



**సంగారెడ్డి జిల్లా 8, డిసెంబర్ ( సామాజిక తెలంగాణ)**

కంది మండల కలివేముల గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలివేముల గ్రామాన్ని జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికలలో తమకు అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం లో దూసుకుపోతున్న శెట్టి రాములు

**మగ్దుం పల్లి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో అభివృద్ధి చేసి చూపిస్తాను**



బీబీనగర్,డిసెంబర్ 8సామాజిక తెలంగాణ

భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరచిన బీబీనగర్,మండలం మగ్దుం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శెట్టి రాములు తన బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా సర్పంచ్ అభ్యర్థి రాములు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం లో,మగ్దుం పల్లి గ్రామం లో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఉచిత విద్యుత్ ఇంకా ఇతర అనేక సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే కుంభం సహకారం తో ఇప్పించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ఇప్పుడు జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గా సీరియల్ నెంబర్ 3బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని గ్రామ పెద్దల మరియు యువత సహకారం తో ఊర్లో అభివృద్ధి ఏందో చేసి చూపిస్తానని అన్నారు.ఎన్నికల ప్రచారం లో గ్రామ పెద్దలు యువకులు,జెశ్వంత్ రెడ్డి వినయ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు టీవీని అందజేసిన

**కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు**



సామాజిక తెలంగాణ దోమ మండలం డిసెంబర్8

దోమ మండల పరిధిలోని కొత్తపల్లి పాఠశాలకు గ్రామంలోని ఉద్యోగాలు పొందిన కొంతమంది డబ్బులను చందాగా వేసుకుని టీవీని అంగజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి పాఠశాల కూడా డిజిటల్ పరంగా ముందుండాలని విద్యార్థులకు ఏఐ విద్య ద్వారా బోధించాలని గ్రామంలోని అందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని దాతలుగా ముందుకు వచ్చి పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఈ విషయంలో విద్యాశాఖ నుండి మావంతు సహకారాలను అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిర్సంపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కేశవులు, దాదాపూర్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, కొత్తపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, దాతలు, ఉపాధ్యాయులు సిఆర్పి రఘు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మంజూరు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వుడ్స్ ఎంక్లేవ్ కాలనీ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్బంగా కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీ పరిధిలోని శివ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు శివరామకృష్ణ, శ్రీహరి రెడ్డి, బిక్షపతి గౌడ్. అనంత రామ్ రెడ్డి. పాండురంగారావు. రాజేందర్ రెడ్డి, శివ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి అనురాధ నరసింహారావు

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పనిచేస్తూ.. ప్రజల్లోకి వెళుతున్నా.. కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ అనురాధ నరసింహారావు.**

కల్లూరు (డిసెంబర్ 8), సామాజిక తెలంగాణ దినపత్రిక.

నా దృష్టిలో బడి, గుడి ఒకటేనని గుడిలోకి వెళితే భక్తితో మోక్షం వస్తుందని బడికి వెళితే విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఓబుల రావు బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి మాళోత్ అనురాధ నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పదేళ్ల క్రితమే పాఠశాల చైర్మన్ గా ఉన్నప్పుడే స్కూలు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించానని, ఆ తర్వాత మూడేళ్లుగా మూతబడ్డ ప్రభుత్వ పాఠశాలను రీఓపెనింగ్ చేయించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేశానని అన్నారు. విద్యార్థుల దృష్ట్యా చేసిన కార్యానికి



స్పందించిన కలెక్టర్ పాఠశాల అభివృద్ధికి పది లక్షల రూపాయలు మంజూరు చేయించారని దాంతో పాఠశాల చుట్టూ ప్రహరీ, ఆధునీకరణ చేయించామని అన్నారు. గ్రామానికి సంబంధించిన రైతుల భూములు దాదాపు 300 ఎకరాలు ముచ్చవరం, రామానుజవరం, మిట్టపల్లి రెవెన్యూ పరిధిలో ఉండి ఒక్కరికి కూడా పట్టా పాస్ పుస్తకాలు లేని పరిస్థితిలో గ్రామస్తుల కోసం పనిచేసి పాసుబుక్కులు ఇప్పించానని అన్నారు. తద్వారా రైతులు ప్రభుత్వ పథకాలకు రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా పొందారని అన్నారు. పనిచేశాననే సంతృప్తి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్నానని తెలిపారు. అంతేకాకుండా సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో 800 మీటర్లు పొడవున్న ఓబులరావు బంజర కాల్వ డొంక మరమ్మత్తులు చేయిస్తానని, రైతులు కూలీలు ఆడవారు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది కాకుండా కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల స్థానిక అవసరాలను గుర్తించి అందుబాటులో ఉంటూ సకాలంలో పని చేస్తానని, ప్రజలు ఇబ్బంది పడే పనులు దరిదాపుల్లో కూడా రానివ్వనని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

# స్థలం పై డబ్బులు ఎవ్వరికీ ఇవ్వకూడదు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.

బీరప్ప నగర్ లో రహదారి వెడల్పు పేరిట మరమ్మతులు చేస్తుంటే వాటర్ లైన్ పగిలి మూడు రోజులైతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల నేడు బీరప్ప నగర్ ప్రజలు నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయాన్ని సిపిఐ నాయకత్వం కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇవాళ సాయంత్రం లోగా మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఒకవేళ పరిష్కరించకపోతే రేపు ధర్నా నిర్వహిస్తామని ప్రజలంతా కలిసి హెచ్చరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ రోడ్డు వేసే క్రమంలో కొంతమంది అవసరాల కోసం రోడ్డు అలైన్మెంట్ ను మార్చడం వల్ల ఆ దారి వెంబడి ఉన్నటువంటి ఇంటి వాళ్లకు కొంత స్థలం ముందు భాగాన ఉండటం జరుగుతున్నది దీన్ని ఆసరాగా చేసుకుని కొంత మంది ఆ ఇంటి యాజమాన్యాల



దగ్గర 50 గజాల వాళ్లకు 50,000,80 గజాల వాళ్లకు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రజలు మాట్లాడుకుంటున్నారు ఈ విషయం సిపిఐ నాయకత్వానికి తెలియడం వల్ల నేడు బస్తి ప్రజలకు ఎవరు కూడా డబ్బులు ఇవ్వద్దని ఆ స్థలం ప్రభుత్వానిదేనని రానున్న రోజుల్లో ఆ స్థలంలో పాదచారుల బాట ఏర్పాటు చేపిస్తామని కాబట్టి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, లక్ష్మి,నాగ లక్ష్మి, భాగ్యమ్మ, సోమేశ్వరి,రవీందర్ రెడ్డి,పి ఎన్ రెడ్డి,సువర్ణ బాలాజీ,ఉమా, నర్సింహా, కళ్యాణి,సత్యమ్మ,ద యాదయ్య, యూసఫ్,వనజ,ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై కరపత్రాలు పంచండి

**విమర్శిస్తున్నారంటే.. ప్రజాబలం ఉన్నట్టేగా. ప్రభుత్వ నిధులతో ఎవరైనా చేస్తారు. సొంత ఖర్చులతో చేయగలరా..? ప్రత్యర్థులకి సవాలు విసిరిన స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి.**

కల్లూరు (డిసెంబర్ 08), సామాజిక తెలంగాణ దినపత్రిక.

ప్రభుత్వం నిధులిస్తే ఎవరైనా చేయొచ్చని ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి ఇక్కడ జరిగిందని అంతేగాని ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా ప్రజలకు సేవలు అందించగల అభ్యర్థిని ఎందుకంటే గ్రామానికి, ప్రజలకు మేలు జరుగుతుందని పేరువంచ గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు(వాసు) అన్నారు. ఇప్పటికే 12 హామీలతో బాండ్ పేపర్ పై హామీ పత్రంగా గ్రామాభివృద్ధి కోసం కరపత్రాన్ని విడుదల



చేశారు.ఇచ్చిన హామీలన్నీ తన సొంత నిధులతో పూర్తి చేస్తానని అన్నారు. వ్యక్తిగత కారణాలతో స్థానికంగా లేకున్నా ప్రజల మద్దతు తనకు ఉందని అన్నారు. మీరు విమర్శలు చేస్తున్నారంటే ప్రజాబలం ఉన్నట్లేగా అని అన్నారు. ప్రజల సమస్య ఏదైన కొండపల్లి కుటుంబం అండగా ఉంటుందని ప్రజలకు తెలుసని అన్నారు.రాజకీయాలకతీతంగా పేరువంచ గ్రామంలో ప్రతి ఇంటితో మాకు అనుబంధం ఉందని అన్నారు. జలగం సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, మంచినీటి సదుపాయం లేని రోజుల్లో 8 బోరు చేతిపంపులు ఏర్పాటు చేసి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చేశామని అన్నారు.గెలుపు ఓటములు ఎన్నో చూసామని అయిన గ్రామాభివృద్ధి కోసం పని చేస్తాం.మరో అవకాశం ఇవ్వండి. పేరువంచ గ్రామంలో సరికొత్త అభివృద్ధిని పరిచయం చేస్తామని అన్నారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ప్రత్యర్థులకు సవాలు విసురుతూ మీరు చేసిన అభివృద్ధిపై కరపత్రాలు విడుదల చేయండి. చేసిన పనులు ఖర్చుపెట్టిన నిధులు పైసలతో సహా చూపించండి. విశ్వసిస్తే ప్రజలే గెలిపిస్తారని అన్నారు. పోటీ సహజమే కానీ ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని అన్నారు.

# స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్ : రూరల్ సిఐ సుధాకర్

**- ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల జిల్లా బ్యూరో(సామాజిక తెలంగాణ న్యూస్)

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ సుధాకర్ మాట్లాడుతూ, ప్రజల్లో భద్రతా భావాన్ని




పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్సై లు ఉమా సాగర్ , గీత, సుధీర్ రావు, రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి అంకాపూర్ లో శ్రీమత్ భగవద్గీతా దీక్ష గాయత్రీ,మృత్యుంజయ మహా యజ్ఞాలు..

**మీడియా ప్రతినిధి,ధర్మ ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్ వెల్లడి..**



ఆర్మూర్,డిసెంబర్ 08 (సామాజిక తెలంగాణ): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామ రెవెన్యూ శివారు (అర్గుల్ వెళ్లే రోడ్డు) లో గల వైదిక ధ్యాన యోగ కేంద్రంలో ఈనెల 9 మంగళవారం నుండి డిసెంబర్ 26 శుక్రవారం వరకు 18 రోజులపాటు ఉదయం సాయంత్రం రెండు పూటలు శ్రీమత్ భగవద్గీతా దీక్ష గాయత్రి మృత్యుంజయ మహా యజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు మీడియా ప్రతినిధి, ధర్మ ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్గశిర కృష్ణపక్షం పంచమి నుండి పుష్య శుక్లపక్షం షష్టి వరకు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు,సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు ఆశ్రమ వ్యవస్థాపకులు,వేద పండితులు శ్రీధరానంద భారతీ స్వామి,వేద పునీతానంద భారతీ స్వామి గార్లచే శాస్త్రోక్తంగా నిర్వహించబడును.ఆసక్తిగల యజ్ఞ దంపతులు సంప్రదాయ దుస్తులు ధరించి రాగలరు. తమ పేర్లను 8106941500 సెల్ నంబర్లో సంప్రదించాలని కంకణాల రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ ఎండు కొబ్బరి, నువ్వులు,బెల్లం, నవధాన్యాలు,దాల్చిన చెక్క, సోంపు,కర్పూరం,ఏలకులు, కిస్మిస్,ఖర్జూరం,అంజీర్, గుగ్గిలం,మైసాక్షి మొదలైన సుగంధ ద్రవ్యాలు హోమంలో సమర్పించవచ్చు.తద్వారా సమస్త సంపదలు సిద్ధిస్తాయి అని అన్నారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి కల్లూరి అనిత వెంకట్ రెడ్డి

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**



మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 8:(సామాజిక తెలంగాణ):- మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగుల పల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామ పంచాయతీ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి అనిత వెంకట్ రెడ్డి సోమవారం గ్రామ ప్రజలను కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి నిధులు తీసుకొచ్చి గ్రామంలోని సిసి రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తిచేసి ప్రజల ఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయడమే నా కర్తవ్యం అన్నారు. ఇసుకబావిగూడెం ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## స్కై జిమ్ ఆధ్వర్యంలో బెంజ్ ప్రెష్ లో స్టేట్ కు సెలెక్ట్.



సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ డిసెంబర్ 8.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 7 12 20 25 నాడు జరిగిన బెంచ్ ప్రెస్ కాంపిటీషన్లో మణుగూరు కు చెందిన స్కై జిమ్ వారి ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్న స్కై జిమ్ మాస్టర్ మరియు అందులో కోచింగ్ తీసుకుంటున్న వ్యక్తులు ఎంతో పట్టుదలతో ప్రతిభ కనబరుస్తూ ఖమ్మంలో జరిగే 13 14 తారీకు స్టేట్ సెలక్షన్లు కావటం ఎంతో సంతోషదాయకం భద్రాచలంలో జరిగిన సెలక్షన్లు స్టేట్ కు సెలెక్ట్ కావడం మన మణుగూరు ప్రజలకు ఎంతో గర్వకారంగా చెప్పుకోదగ్గ విషయం కావున ప్రతి ఒక్కరూ స్కై జిమ్ వారి కోచింగ్ తో ఎంతోమందిని ఆరోగ్యవంతులుగా తయారవుతూ భద్రాచలంలో జరిగిన సెలక్షన్లో మాస్టర్ కొమిరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కి సెలెక్ట్ అయిన వారిలో మణుగూరుకు చెందిన స్కైజింగ్ మాస్టర్ రవీందర్ రెడ్డి నాగరాజు పాండురాజ్ పొదిల. సుబ్బారావు షబీర్ పాష అబ్బాస్ మరియు తదితరులు పాల్గొని బెంచ్ ప్రెస్లో స్టేట్ కు సెలెక్ట్ అవటం మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి : జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి

**-జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్**

**-ఎన్నికల ప్రక్రియపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**



జగిత్యాల జిల్లా బ్యూరో(సామాజిక తెలంగాణ న్యూస్) సోమవారం మల్లాపూర్ మండలం లో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పి సి ఈ వో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు.ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, ఎంపిడివో శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే ఇస్కబావి గూడెం గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధిచేస్తా

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి**



మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 8:(సామాజిక తెలంగాణ):- మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ పంచాయితీ టిడిపి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇస్కబావిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గడపగడప తిరుగుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. గ్రామస్తులు తనను చేరదీసి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే గ్రామ పంచాయతీ ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని మోడల్ విలేజ్ గా అభివృద్ధి పరుస్తారని ఆమె అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి రక్షణ వ్యవస్థను మరింత పటిష్టంగా ఏర్పాటు చేస్తారనన్నారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటానని ప్రజలు తనను ఆశీర్వదిస్తే నిరంతరం గ్రామ సేవలో గడుపుతానన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## ప్రజాసేవకై వస్తున్న ఆశీర్వదించండి అండగా ఉంటా



సామాజిక తెలంగాణ న్యూస్ డిసెంబర్ 8 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మద్దివేణి లక్ష్మి / దేవేందర్ గారు ప్రజాసేవకై వార్డు సమస్యలు తీర్చడానికి ఏ సమస్య వచ్చినా తన ముందు ఉంటానని మూడో వార్డు లో గల సమస్యలను అధికారుల దగ్గరికి తీసుకువెళ్లి వార్డు అభివృద్ధికై కృషి చేస్తానని లక్ష్మి గారు తెలిపారు లక్ష్మీ గారు మహిళా సంఘాలలో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చెప్తూ సమస్యలను పరిష్కరించడంలో అనుభవం గల నాయకురాలుగా ఉన్న తను మీ ముందు వస్తున్నానని తనను ఆశీర్వదించి తనను అధిక మెజార్టీతో మూడో వార్డులో తనను గెలిపించాలని కోరుచున్నారు

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో,భువనగిరి మండలంలోని గ్రామాలలో పోలీసుల కవాతు



భువనగిరి రూరల్ డిసెంబర్ 8సామాజిక తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని తుక్కాపురం,మరియు బండసోమారం గ్రామాలలో సిఐ చంద్రబాబు ఆధ్వర్యంలో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మరియు సిబ్బంది గ్రామ,వీధులలో కవాతు నిర్వహించారు.ఈ సంద ర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు,మాట్లాడుతూ ఓటర్లు భయభ్రాంతులకు లోను కాకుండా,ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగిం చుకోవాలని సూచించారు. ఊర్లో ఏదైనా,జరిగితే వెంటనే 100డయల్ చేయాలనీ అన్నారు.పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు.అలాగే ఊర్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలు సజావుగా జరగడానికి ఊరి పెద్దలు యువత సహకరించాలని కోరారు.కవాతు లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- దోమ మండల ఎస్ఐ వసంత్ జాదవ్**




సామాజిక తెలంగాణ దోమ మండలం డిసెంబర్8 దోమ మండల పరిధిలోని బొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైం, డ్రగ్స్, మత్తు మందులు, సమాజానికి హాని కలిగించే కార్యక్రమాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన దోమ మండల ఎస్ఐ వసంత్ జాదవ్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులకు పేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వాట్సాప్, వంటి సోషల్ మీడియా గ్రూపులో వచ్చే సందేశాలు చదవడం, ఓటిపిలు చెప్పడం వల్ల మన ఫోన్ హాక్ చేసి అకౌంట్ లోని డబ్బులు దొంగిలించడం జరుగుతుందనీ వీటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ వయసులో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, గుట్కా, పాన్ మసాలా, వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు నరేందర్, సిఆర్పి వేంకటేష్, మల్లేష్, కానిస్టేబుల్ వెంకటరెడ్డి, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా.. కడారి వీరస్వామి...



పెద్దపల్లి డిసెంబర్ 8 (సామాజిక తెలంగాణ): మల్యాల గ్రామ సర్పంచిగా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి కడారి వీరస్వామి పేర్కొన్నారు.సోమవారం మల్యాల ,జగ్గయ్యపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు నాకు తెలుసు అని,ముఖ్యంగా గ్రామంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన ఉందని ప్రతి సమస్యను ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ పరిష్కరిస్తానని పేర్కొన్నారు.ముఖ్యంగా రైతుల సమస్యలు, యువత,విద్యార్థుల, సమస్యలు,తదితర సమస్యలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధి సహకరించాలని గ్రామస్తులను కోరారు. రోడ్లు,కాలువలు, మంచినీరు,కరెంటు ఇతర సమస్యలు ఏమున్నా అంకిత భావంతో పనిచేసే గ్రామస్తులను కుటుంబ సభ్యులగ చూసుకుంటానని పేర్కొన్నారు.రేపు 11 వ తారీకు జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మల్యాల గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



**డిసెంబర్ 8 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)** సనత్ నగర్ లోని బి కె గూడ లో సోమవారం నీరుడు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. స్వామి వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పుట్టల శేఖర్, బిఆర్ఎస్ నాయకులు మీర్జా ఖలీల్ బెగ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్, పీయూష్ గుప్తా, జితేందర్ శుక్లా, ప్రదీప్ గౌడ్, పురుషోత్తం, జి .ప్రవీణ్, సచిన్ రాథోడ్ ,సాయి, సురేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బి.ఎర్రన్న పార్థివదేహం పై పూలమాలలు వేసి - కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన

### - వై. శ్రీనివాసులు రెడ్డి సీనియర్ నాయకులు



జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)డిసెంబర్ 08 : మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో సోమవారం బి.ఎర్రన్న మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ శైలజా రెడ్డి భర్త శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఎర్రన్న భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల సోంపల్లి సుధాకర్ రెడ్డి,చాప కండ్ల కర్రెన్న,ఎల్లప్ప, గోకారన్న,తెలుగు కృష్ణమూర్తి,శ్రీనివాస్ గౌడ్,పెద్ద రంగన్న,మీసాల రాముడు,వడ్డే గోపాల్,పెద్దింటి రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి.

### శాలిగౌరారంలో బ్యాలెట్ పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తుంగతుర్తి (శాలిగౌరారం) డిసెంబర్ 8, (సామాజిక తెలంగాణ):** గ్రామపంచాయతీ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని బ్యాలెట్ పంపిణీ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్లు శాంతియుత,స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్ రావు,డిపిఓ వెంకయ్య, హౌసింగ్ పి.డి రాజ్ కుమార్,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి గ్రామంలో ఘనంగా - సీయోను కల్వరి కొండ ప్రథమ వార్షికోత్సవం

### బైబిల్ లో నుండి క్రీస్తు బోధనలను తెలియజేసిన పాస్టర్ రెవరెండ్.వి. ప్రకాష్ ప్రత్యేక స్తుతి గీతాలు,ప్రార్థనలతో - యేసుక్రీస్తుని ఆరాధించిన భక్తులు



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక )డిసెంబర్ 08** సోమవారం మల్దకల్ మండలం పాల్వాయి గ్రామము లో ఏర్పాటు చేసిన సీయెను కల్వరి కొండ దగ్గర ప్రథమ వార్షికోత్సవం సందర్బంగా భక్తులు యేసుక్రీస్తుని త్యాగాలను కొనియాడుతూ స్తుతి గీతాలతో,ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ వి.ప్రకాష్ పాస్టర్ బైబిల్ లో నుండి యేసుక్రీస్తు క్రీస్తు ప్రభువు మానవాళి కి చూపిన సన్మార్గం గురించి భోదించారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలు, స్త్రీలు,చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని కాపాడింది కెసిఆర్
### బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కర్రోళ్ల స్వప్న కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
### మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ డిసెంబర్ (8):** కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చలేదని, మరోసారి ఆ పార్టీ నాయకులను నమ్మితే నట్టేట్లో మునిగినట్లేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గోపాల్ పేట్ మండల కేంద్రంలో బారాస మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థి కోసం ఆయన ప్రచారం చేశారు ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల లాగా బోగస్ మాటలు ఇచ్చి దాట వేసే మనిషిని కాదని మాట ఇస్తే మడమ తిప్పను అని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే రాబోవు సర్కారులో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు సంక్షోభంలో ఉన్న రైతాంగాన్నీ రాజులను చేసిన ఘనత కెసిఆర్ ది అని కొనియాడారు. 24గంటల కరెంట్,సాగు తాగు నీళు ,,సకాలం పెట్టుబడి సాయం,కొరత లేకుండా యూరియా,సరఫరా,సకాలములో ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని కాపాడింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేండ్లు పూర్తి అయిన ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని జరగలేదని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ 420హామీలు,ఆరు గ్యారంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ నాయకులకు పాలించే హక్కు లేదని మండిపడ్డారు.బిఆర్ఎస్ అభ్యర్థి కర్రోళ్ల స్వప్నను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబితే ఇచ్చిన హామీలు అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలరాజు,మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ రామారావు,కాశీనాథ్, మణ్యం నాయక్,మతీన్,ఎద్దుల గోపాల్,వి.గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించండి సర్పంచ్ గా నన్ను గెలిపించండి

**-ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా.**
**-గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.**
**-ప్రజా సేవే నా ధ్యేయం.**
**-సుంక నరేందర్**




**(తిమ్మాపూర్ మండలం సామాజిక తెలంగాణ ప్రతినిధి)డిసెంబర్-8** తిమ్మాపూర్ మండలం ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా సుంక నరేందర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.సుంక నరేందర్ మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించండి.గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా,గ్రామ అభివృద్ధి నా లక్ష్యం గా ముందుకు సాగుతాను అని తెలిపారు.

**గ్రామ సర్పంచ్ గా నా హామీలు:**

-సంఘంపల్లి లోని బీసీ సంఘానికి సంఘ భవన నిర్మాణం.
-సంఘం పల్లి పెద్దమ్మ గుడికి కరెంటు సాంక్షన్ చేపిస్తా.
-మండమీది పల్లిలో వినాయక మండపం నిర్మాణం.
-ఎస్సీ కాలనీలో గంగిపెల్లి శంకర్ ఇంటి ముందు ఎస్సి కమ్యూనిటీ భవనం అసంపూర్తిగా ఉన్నదానిని పూర్తి చేపిస్తా.
-ఎస్సీ కాలనీలో గట్టు శ్రీనివాస్ ఇంటిముందు ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో ఫంక్షన్ హాల్ కు,వంట కొరకు షెడ్డు నిర్మాణం.
-ఇందిరా నగర్ బీసీ సంఘానికి సంఘ భవనం నిర్మిస్తాను.
-గ్రామంలో డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరచడం,డ్రైనేజి లేని వాడలో డ్రైనేజిలు నిర్మిస్తాను.
-నల్లా కలెక్షన్లు పునరద్ధించడం మరియు నల్లా కనెక్షన్లు లేని వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించడం.
-గ్రామంలో అసంపూర్తిగా ఉన్న మెరుగు పరుస్తాను.
-గ్రామంలోని సర్కిళ్ళ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేపిస్తాను.
-ఇందిరా నగర్ మరియు సంఘం పల్లిలో హనుమాన్ గుడికి అభివృద్ధి పనులు చేపిస్తాను.
-ఇందిరానగర్ నడి ఒడ్డున బొడ్రాయి నిర్మించడం.అందరి సహకారంతో ఏర్పాటు చేయడం.
-ఇందిరా నగర్ గ్రామంలో ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు బాండ్ ఇవ్వడం.
-ఇందిరానగర్ లోని శితిలావస్తలో ఉన్న ఇండ్లకు,ఇండ్లు ఇప్పిస్తాను.

నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే నేను ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని తెలిపారు.గ్రామ ప్రజల ఆశీష్యులతో ఇందిరానగర్ గడ్డ మీద విజయ పథాకం ఎగురవేస్తానని,ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించి సుంక నరేందర్ అను నాకు లేడి పర్సు గుర్తు పై గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించగలరని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

# శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు కవాతు...

### ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.. డి.ఎస్.పి ప్రసన్నకుమార్..



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, డిసెంబర్ 08** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించడం జరుగుతుందని డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లగ్ మార్చ్ (అవగాహన కార్యక్రమం) నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తపల్లిలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రత చర్యలు ,శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు పోలీసు కవాతు మరియు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ,, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాత్రగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర పలోభాలు ఇవ్వడం, తీసుకోవడం చట్టపరంగా నేరమని, ప్రజలు ఎలాంటి ప్రబోవాలకు లొంగకుండా తమ ఓటును సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ప్రవర్తన ఉల్లంఘన గురించి వివరించారు. గుంపులుగా తిరగడం, రాత్రివేళ క్యాంపులు నిర్వహించడం, ఓటర్ల పై ఒత్తిడి లేదా ప్రభావం చూపడం ఆఫర్లు, అనాధికారి ప్రచారాలు, పత్యార్థులపై వ్యక్తిగత దూషణాలు చేసే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జార్జ్, ఎస్ఐలు సారా శ్రీనివాస్ గౌడ్, లింగం, హైమద్, నరేష్ తోపాటు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు



**సామాజిక తెలంగాణ న్యూస్ డిసెంబర్ 8 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in